
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 21 | ది. 19-4-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 21 | Date : 19-4-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త..!

**అమరావతి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఇకనుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కూడా ఇంప్రూవ్మెంట్ రాసే అవకాశం కల్పించిన ఏపీ ప్రభుత్వం..! ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల మాదిరిగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కూడా తమ మార్కులను మెరుగుపరుచుకునే అవకాశాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే కల్పిస్తున్నట్లు తెలిపిన ఇంటర్ బోర్డు కార్యదర్శి పి.రంజిత్ బాషా..!

# మహిళా సాధికారతలో ఏపీ ముందుంది

- మహిళల్ని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు
- మహిళల ఓట్లు అడిగే పార్టీలు రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడమేంటి?
- 33% రిజర్వేషన్లు అమలయ్యే దాకా పోరాడతాం
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి తెలిసింది కూల్చడం, నరకడమే
- ఇక్కడ ఉన్నది 1995 సీఎం... గొడ్డలి పార్టీ ఆగడాలు సాగనివ్వను
- జూన్ నాటికి పట్టణాల్లో 100% చెత్త క్లియర్
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం





**నిడదవోలు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ నేతృత్వంలోని మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేదని, కానీ ప్రతిసారీ మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకు అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు ఎన్నటికీ మనుగడ సాగించలేవని, మహిళలకు 33 % రిజర్వేషన్లు అమలయ్యే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వర్ణాంధ్రహో- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆడబిడ్డలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రం బిల్లు పెడితే కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు అడ్డుకున్నాయి. రిజర్వేషన్లు సాధించే వరకూ ఆడబిడ్డలకు అండగా ఉంటాం. కాంగ్రెస్ సహా దాని మిత్రపక్షాలు మహిళ బిల్లును ఎందుకు అడ్డుకున్నారో సమాధానం చెప్పాలి. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు... నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నాను. ఆనాడు బిల్లు పెట్టేందుకు కాంగ్రెస్ సపోర్టు చేసేందుకు ఒప్పుకోకపోవడంతో విత్ డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రధానిగా వాజ్ పేయి హయాంలో నాలుగు సార్లు బిల్లు తెచ్చారు. ప్రతిసారీ బిల్లు పాస్ కాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. 2010లో యూపీఏ అధికారంలో ఉండగా మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదించారు. దాన్ని బీజేపీ కూడా సమర్థించింది. కానీ లోక్ సభకు బిల్లు తీసుకురాకుండా మహిళలకు కాంగ్రెస్ ద్రోహం చేసింది. ప్రధాని మోదీ 2023లో మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకొస్తే అందరూ సహకరించారు. దేశంలోని మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలని ప్రధాని మోదీ పట్టుదలతో బిల్లు తీసుకొస్తే మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎంతవరకూ సమంజసం? చిన్న రాష్ట్రాలు, దక్షణాది రాష్ట్రాలకు డీ లిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందంటున్నారు. ఆ లాజిక్ ఏంటో నాకు అర్థం కావడంలేదు. ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం పెరుగుతాయని పార్లమెంటు సాక్షిగా హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. వాజ్ పేయి హయాంలో 1971 లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారింది. 1996 నుంచి 2026 వరకూ 30 ఏళ్లుగా మోసం చేస్తూనే ఉన్నారు. మహిళా బిల్లు ఎప్పుడు పాస్ అవుతుందో ఆ దేవునికే తెలియాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా మేము 2017లోనే అసెంబ్లీలో తీర్మానం చేశాం. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళలకు చేసిన మోసంపై ప్రజా చైతన్యం తీసుకొస్తాం.. మహిళలను చట్టసభల్లో చూడాలన్నది నా ఆకాంక్ష. కాంగ్రెస్ నుంచి వచ్చిన తోక పార్టీ రాష్ట్రంలో ఉంది. వారికి మహిళల సమస్యలు పట్టవు. మహిళలను గౌరవించినప్పుడే సమాజం ముందుకు వెళుతుంది."అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**మహిళల సామర్థ్యాన్ని గుర్తించి గౌరవించాం..**

"మహిళలు ఎందులోనూ తక్కువ కాదు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఇంటిని సమర్థవంతగా నిర్వహించడంలో మహిళలు ముందున్నారు. దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. ఆస్తిలో సమానహక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నేను మహిళల ఆర్థిక ప్రగతి కోసం డ్వాక్రా సంఘాలు స్థాపించాను. నేడు డ్వాక్రా మహిళలు రూ. 50 వేల కోట్ల రుణాలు తీసుకుంటున్నారు. రూ. 25 వేల కోట్ల కార్పస్ ఫండ్ పొదుపు సంఘాల దగ్గరుంది. మహిళలకు ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. దీంతో వరకట్న సమస్యను పూర్తిగా రూపుమాపాం. ఐటీలో భర్త కంటే భార్యనే ఎక్కువగా సంపాదిస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ప్రతి నెలా ఒకటో తేదీన 63 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నాం.

# బీజేపీ మిత్రపక్షాలకు భవిష్యత్తులో ఇబ్బందులే: సీఎం రేవంత్ రెడ్డి



**ఢిల్లీ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేల పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. శనివారం ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్‌చాట్ చేశారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉండటంతో.. టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాటిని అమల్లోకి తీసుకువచ్చేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తాను రాజుగా 2/ 3వ వంతు మెజార్టీతో చట్టం చేసుకుంటే ఎవరూ ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు కేంద్రం రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# పవన్ కల్యాణ్‌కు తీవ్ర అస్వస్థత

- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా శస్త్రచికిత్స
- అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్
- వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన
- పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి
- పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన




**హైదరాబాద్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు. వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# చెరువుల అభివృద్ధి ద్వారా ప్రజలకు శుద్ధ జలాలు అందిస్తాం

- మొగలచెరువు సుమారు. ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపడతాం త్వరలో మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలో మొగల చెరువు దగ్గర నిర్వహించిన జల దార,జల హారతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి. మాట్లాడుతూ పూర్వం చెరువులు శుద్ధ జలాలతో కల కలలాడుతూ ఉండేవని వాటి ద్వారా త్రాగునీరు, సాగునీరు అంది ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేవారని అన్నారు. కానీ నేటి ఆధునిక జీవన శైలిలో ప్రజల జీవన శైలి మారి అత్యధికంగా వస్తువుల వినియోగం ఇతర పదార్థాల వాడకం ద్వారా వ్యర్థ పదార్థాలు ఎక్కువై అధిక సంఖ్యలో చెత్త పేరుకొని చెత్త మురికి కాలువల ద్వారా ఇలాంటి పెద్ద పెద్ద చెరువులకు చేరుకుని పూడిపోవడం గుర్రపు డెక్క పెరిగిపోవడం తద్వారా అనేక క్రిమికాటకాలు చేరడం వల్ల దోమలు ఇతర కీటకాల బెడద పెరిగి తద్వారా విశ జ్వరాలు మరియు అనేక రోగాలతో సతమయి అనారోగ్యానికి లోనయ్యి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని. ఈ ఆర్థిక భారాన్ని నుంచి బయటపడడానికి ప్రతి ఒక్కరూ తమ తమ వంతుగా పరిశుభ్రతను పాటించాలని, చెత్తను చెరువులలో డ్రైనేజీలో పడవేయకుండా ఉండాలని సూచించారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ప్రతి ఏడాది చెరువుల పూడికలు గుర్రపు డెక్కలు తీసి చెరువులను శుభ్రంగా శుభ్రపరిస్తే శుద్ధ జలాలు నిల్వఉండి అధిక జలాల ఉత్పత్తికి ఉపయోగపడతాయని, చెరువులు అభివృద్ధి చేసి ఒక సుందరవణంగా తయారుచేసి చెరువుగట్టపై ఎలాంటి కట్టడాలు లేకుండా పిచ్చ మొక్కలు చెత్త పేరుకు పోకుండా చూడడం ద్వారా చెరువులు శుభ్రపడి స్వచ్ఛమైన నీరు అందిస్తాయని, తద్వారా స్వచ్ఛమైన నీరు ప్రజలకు అందుతుందని అన్నారు. వంద రోజుల ఈ కార్యక్రమానికి

- 8లో


## గ్రామ పంచాయితీ కార్యాలయం, జమ్మవరం

### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 01/2026 తేది. 18-04-2026

యన్.టి.ఆర్ జిల్లా, వీరులపాడు మండలం, జమ్మవరం గ్రామ పంచాయితీ 2026-27 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై -2 (ఇద్దరు వ్యక్తుల) సేవలు వినియోగించుకొనుటకు 2 (ఇద్దరు వ్యక్తుల) సప్లయి కోరుచూ ది.20-04-2026వ తేదీ ఉదయం 11 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం | టెండరు వివరములు | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు -1(ఒక్కరు) వ్యక్తుల సేవలు | 18.04.2026 నుండి 31.03.2027 వరకు (347 రోజుల కాలము) | రూ. 1000/- |
| 2) | గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు -1(ఒక్కరు) వ్యక్తుల సేవలు | -Do- | |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీ కె.వెంకయ్య, ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయితీ - జమ్మవరం
సం/- శ్రీ బొజ్జగాని గిరీష్, పంచాయితీ అభివృద్ధి అధికారి, గ్రామ పంచాయితీ - జమ్మవరం

## గ్రామ పంచాయితీ కార్యాలయం, నందలూరు

### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 01/2026 తేది. 18-04-2026

యన్.టి.ఆర్ జిల్లా, వీరులపాడు మండలం, నందలూరు గ్రామ పంచాయితీ 2026-27 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై -2 (ఇద్దరు వ్యక్తుల) సేవలు వినియోగించుకొనుటకు 2 (ఇద్దరు వ్యక్తుల) సప్లయి కోరుచూ ది.20-04-2026వ తేదీ ఉదయం 11 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం | టెండరు వివరములు | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు -1(ఒక్కరు) వ్యక్తుల సేవలు | 18.04.2026 నుండి 31.03.2027 వరకు (347 రోజుల కాలము) | రూ. 1000/- |
| 2) | గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు -1(ఒక్కరు) వ్యక్తుల సేవలు | -Do- | |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీ పాల్ కెనడి, ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయితీ - నందలూరు
సం/- శ్రీ చాట్ల వెంకటేశ్వర్లు, పంచాయితీ అభివృద్ధి అధికారి, గ్రామ పంచాయితీ - నందలూరు


# పునర్విక‌కు పునర్జన్మ

**- చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా మంత్రి నారా లోకేష్ అలుపెరుగని కృషి**

- రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ విదేశాల నుంచి తెప్పించేందుకు లోకేష్ సాయం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్ బో ఆసుపత్రిలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు
- నెటిజన్లు, ప్రజల ప్రార్థనలు-సహాయం ఫలించేందుకు అన్నగా అండగా నిలిచిన లోకేష్
- పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి లోకేష్, వైద్యులు, ప్రజలకు కుటుంబసభ్యుల కృతజ్ఞతలు



**హైదరాబాద్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కొన్ని నెలల క్రితం మీడియా- సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. -సేవ్ పునర్విక.. పునర్వికను కాపాడుకుందాం..- అంటూ లక్షల హృదయాలు స్పందించాయి. చేతనైన సాయం చేశాయి. చేయలేని వారు ప్రార్థించారు. ఇంజెక్షన్ కోసం వెల్లువలా విరాళాలు వచ్చాయి. ఇంకా చిన్నారి చిరునవ్వులు వెలగాలంటే 6 కోట్లు కావాలి..అప్పుడే అందింది మంత్రి నారా లోకేష్ రూపంలో ఆపన్నహస్తం. ఇంకా ఎంత అవసరమైతే అంతా తానే సమీకరిస్తానని, అన్ని విధాలా అండగా ఉంటానని పునర్విక తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా అన్నీ తానై వ్యవహరించిన నారా లోకేష్. పునర్వికకు పునర్జన్మను ప్రసాదించే చికిత్సకు సాయం అందించారు. విదేశాల నుంచి రూ.16 కోట్ల ఇంజెక్షన్ తెప్పించేందుకు సహకరించారు. ఇంజెక్షన్ వేసేటప్పుడు చిన్నారి పునర్విక చెంతనే ఉన్నారు. సాయం అందించిన లక్షలాది మంది ప్రార్థనలు ఫలించాయి. పునర్జన్మ పొందిన పునర్విక అన్నయ్య లోకేష్ చేతుల్లోంచి బోసినవ్వులు చిందిస్తోంది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ(హాహీహా ఫ్రాజు-1) వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండతో పునర్జన్మ లభించింది. ఇంజెక్షన్ ను అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన సాయంతో పునర్విక ప్రాణాలు నిలిచాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో ఈ ఉదయం మంత్రి నారా లోకేష్ సమక్షంలో వైద్యులు అమెరికా నుంచి తీసుకువచ్చిన జోల్ జెన్ స్మా అనే జీన్ థెరపీ ఇంజెక్షన్ ను చిన్నారికి ఇచ్చారు. అనంతరం మంత్రి లోకేష్.. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి ఏడుస్తుండటంతో కొద్దిసేపు ఎత్తుకుని లాలించారు. చిన్నారిని కాపాడటం తన బాధ్యత అని, అన్ని విధాలా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. లక్షలాది మంది ఆశీస్సులతో పునర్విక ప్రాణాలు కాపాడుకోగలిగామని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.




# గోదావరిఖనిలో కొత్త రోడ్లకు శ్రీకారం!!

**రూ 2.5 కోట్లతో విస్తరణ పనులు షురూ**
**ప్రజల కోసం సింగరేణి - ఎమ్మెల్యే భాగస్వామ్యం**
**మౌలిక సదుపాయాల కల్పనలో మరో కీలక అడుగు**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గంలోని ఆర్జీ–1 ఏరియా పరిధిలో జవహర్ నగర్ నుండి పరశురాం నగర్ 5 ఇంక్లైన్ వరకు చేపట్టనున్న రోడ్ల విస్తరణ పనులకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్జీ–1 జీఎం డి.లలిత్ కుమార్ సమక్షంలో భూమి పూజ చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. సింగరేణి సంస్థ అందించిన రూ. 2.5 కోట్ల నిధులతో ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోంది. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ, కాలనీలలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనదారుల సౌకర్యార్థం ఈ రోడ్ల విస్తరణకు సింగరేణి యాజమాన్యం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఈ రోడ్ల పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, రాబోయే మూడు నుంచి నాలుగు నెలల కాలంలో నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కాలనీల రూపురేఖలు మార్చేలా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే చొరవ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, సింగరేణి అధికారులు, డిజియం సివిల్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డా. శోభరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం అన్నమా స్వరార్చన



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ):**అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా. శోభారాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదానం--అన్నమ ఎస్ స్వరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.ఈ శనివారం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు.సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం,లక్ష్మీ అష్టోత్తరం, అన్నమయ్య అష్టోత్తరం,అన్నమ గాయత్రితో కార్యక్రమం ప్రారంభమైంది.అనంతరం చి. వైష్ణవి సిద్ధవరపు అన్నమయ్య సంకీర్తనలను మధుర స్వరాలతో ఆలపించి భక్తులను ఆకట్టుకున్నారు.కీబోర్డు,వేణువు,తబలా వాయిద్యాలతో కళాకారులు గానానికి మాధుర్యం చేకూర్చారు.ఈ సందర్భంగా డా. శోభారాజు ఒక సంకీర్తనకు భావార్థాన్ని వివరించి గానాన్ని అభినందించారు.తదనంతరం వైష్ణవి,వాద్యకారులను సత్కరించారు. ఈ కార్యక్రమం మంగళహారతి,ప్రసాద వితరణతో ముగిసింది.

# స్త్రీ స్వరంకు సభలో అడ్డుకట్ట!!




స్వరానికి సభల్లో స్థానం రావాలని
సంవత్సరాలుగా ఎదురు చూసిన ఆశల కథ ఇది
మూడొంతుల హక్కు అంటూ వెలిగిన దీపం
మళ్లీ చీకటిలో కలిసిన దుఃఖ గాథ ఇది!!
న్యాయం పేరుతో నడిచే రాజకీయం
ఎందుకు స్త్రీకి మాత్రమే ఆలస్యం చేస్తుంది?
సమానత్వం మాటల్లోనే మిగిలిపోతే
సాధికారత ఎలా సాకారం అవుతుంది?!!
గోడల మధ్య కాదు, గౌరవం కావాలి
సభల మధ్య ఆమె స్వరం వినిపించాలి
ఆమె ఓటు మాత్రమే కాదు, ఆలోచన కూడా
దేశ దిశను మార్చగల శక్తి అవుతుంది!!
ప్రతీ తల్లి గుండెలో ఓ నాయకురాలు ఉంది
ప్రతీ కుమార్తె కన్నుల్లో ఓ భవిష్యత్తు ఉంది
బిల్లులు కాదు, నిజమైన సంకల్పం కావాలి
స్త్రీ హక్కులకు నిలబడే ధైర్యం కావాలి!!
వాయిదా పడిన ప్రతీ రోజు
ఆమె కలలపై భారమవుతోంది
అయినా ఆగదు ఈ ప్రయాణం
ఆమె అడుగు మళ్లీ ముందుకు వేస్తుంది
ఒక రోజు సభలన్నీ చెబుతాయి
"ఇది ఆమె హక్కు" అని గర్వంగా!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# నాళాల్లో చెత్త వేస్తే రూ.500 ఫైన్!!

● **పౌరుల భాగస్వామ్యంతోనే అందమైన రామగుండం సాకారం** ● **మేయర్ మహంకాళి స్వామి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, మున్సిపల్ అధికారులతో కలిసి నిర్వహించారు. కార్పొరేటర్ మార్కపురి సూర్య నేతృత్వంలో జరిగిన ఈ పర్యటనలో డివిజన్‌లోని ప్రధాన నాళాలు, శానిటేషన్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రామగుండాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రతిరోజూ ఉదయం మేయర్ డివిజన్ల బాట పడుతున్నారని, నాళాల శుద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. నాళాల్లో చెత్త వేస్తే 500 రూపాయల జరిమానా విధిస్తామని మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా శానిటేషన్ వ్యవస్థపై దృష్టి సారించి నాళాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. రామగుండం పునర్నిర్మాణంలో, అభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని, నాళాల్లో చెత్త వేయకుండా ఇతరులను కూడా వారించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. రామగుండం కార్పొరేషన్‌ను అందమైన నగరంగా తీర్చిద్దడమే తన ధ్యేయమని, 41వ డివిజన్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా గౌరవంపై ముదిరిన రాజకీయ పోరు!!

● **రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్ర విమర్శలు** ● **నిరసనగా దిష్టిబొమ్మ దహనం** ● **రాహుల్ గాంధీ వైఖరి వల్లే బిల్లు నిలిచిపోయింది** ● **మహిళల సాధికారతకు కాంగ్రెస్ అడ్డంకి అని లోక్ సభ సాక్షిగా తేలిపోయింది** ● **కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**బీజేపీ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కందుల సంధ్యారాణి, ఇతర మహిళా నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన నిరసన కార్యక్రమం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.....మహిళా రిజర్వేషన్ బిల్లుకు గతంలో అడ్డుపడింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. లోక్‌సభ సాక్షిగా మహిళల పట్ల కాంగ్రెస్ నాయకత్వం చూపిన వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ మహిళల హక్కుల విషయంలో సరైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మహిళల సామర్థ్యాన్ని తగ్గించి చూస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ఆమె తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలకు అనేక అవకాశాలు కల్పించబడినట్లు చెప్పారు. బీజేపీ ప్రభుత్వం మహిళల గౌరవం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం మహిళా అంశాలను వాడుకుంటోందని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు. మహిళల గౌరవం కాపాడటంలో బీజేపీ ముందుంటుందని వారు నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ ఘటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 5వఇంక్లైన్‌లో శ్మశాన వాటికకు స్థలం పరిశీలన!!

● **మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలి** ● **ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు** ● **త్వరలోనే పనులు ప్రారంభం చేయాలని ఆదేశాలు** ● **రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి శనివారం 5 ఇంక్లైన్ ప్రాంతంలో పర్యటించారు. హిందూ, క్రిస్టియన్ మతాల శ్మశాన వాటిక ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని ఇద్దరు నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని వర్గాల వారికి సమానంగా ఉపయోగపడే విధంగా శ్మశాన వాటికను నిర్మించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. మరణానంతర కార్యక్రమాలకు అవసరమైన అన్ని వసతులు ఈ స్థలంలో ఉండాలని పేర్కొన్నారు. మేయర్ మహంకాళి స్వామి కూడా స్థలాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. ఈ శ్మశాన వాటిక ఏర్పాటుతో స్థానికుల చిరకాల డిమాండ్ నెరవేరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థల పరిశీలన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి అతి త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా అన్ని మతాల వారికి ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని నేతలు హామీ ఇచ్చారు.

# మహిళ సాధికారికత విషయంలో.... కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు.

**మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం సిగ్గుచేటు.**
**జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కమలాకర్.**





**జవహర్ నగర్, ఏప్రిల్ 18: (వార్తా ప్రభ)**మహిళ రాజకీయ సాధికారికత విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని మహిళా బిల్లును పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం దేశ చరిత్రలోనే సిగ్గు చేటు అని తద్వారా కాంగ్రెస్ పార్టీ తన గొయ్యిని తనే తొవ్వుకుందని జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కలికోట కమలాకర్ దుయ్యబట్టారు. పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ, మహిళా మోర్చా జవహర్ నగర్ పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో శనివారం బాలాజీ నగర్ ప్రధాన రహదారులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న మహిళా బిల్లును నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం చట్టసభల్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేస్తుంటే మహిళా రాజకీయ సాధికారికత విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే రానున్న రోజుల్లో భారత దేశ రాజకీయ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకపోవడం ఖాయమన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని అలాగే ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుకు సహకరించి తమ విజ్ఞతను ప్రదర్శిస్తే ఆదర్శంగా నిలిచేదని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ తమ వక్ర బుద్ధిని మానుకొని రాబోయే పార్లమెంటు సమావేశాల్లో మహిళ బిల్లుకు మద్దతు తెలుపుతూ ప్రజా ఆగ్రహానికి గురికాకుండా తప్పించుకోవచ్చునన్నారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి, రాస్తారోకో కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, మరాటి బాబు, లిఖిత యాదవ్, వనభోజు రాజేశ్వరి, కోమాకుల రాజు, ఓరిగంటి లత, నవీన్, చంద్రశేఖర్, రాఘవేంద్ర ,లక్ష్మి, సందీప్, రాజు నాయక్, మహిళా నాయకురాలు జ్యోతి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి..



**మోపిదేవి: అవనిగడ్డ: ఏప్రియల్ 18(వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మోపిదేవిలో స్వయంభువుగా వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బి.వి.ఎల్.ఎన్. చక్రవర్తి కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు.శనివారం స్వామి వారి దర్శనానికి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు.నాగపుట్టలో పాలు పోసి మొక్కు బడులు చెల్లించుకున్న అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు .అనంతరం ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదనరావు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలు ఆయనకు అందజేశారు.తహశీల్దార్ హరనాథ్ , ఎస్ఐ గౌతమ్ కుమార్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# టీజీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రత్యేక క్లాసులు!!

**వివిధ తరగతుల్లో అడ్మిషన్లకు ఎంట్రన్స్ ఎగ్జామ్ సందడి**

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** లింగాపూర్ టీజీ మోడల్ స్కూల్ ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది అని ప్రిన్సిపల్ సదానందం ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఈ తరగతులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు క్రమం తప్పకుండా జరుగుతాయి. అమ్మాయిల కోసం హాస్టల్ వసతిని, అబ్బాయిల కోసం మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించారు.విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా ఈ తరగతులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి అని కోరారు. మరోవైపు ఏప్రిల్ 19 ఆదివారం రోజున పాఠశాలలో వివిధ తరగతులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆరవ తరగతి కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, రెండు కేంద్రాలలో పరీక్ష ఉంటుంది. 7 నుండి 10 తరగతుల ఖాళీ సీట్ల కోసం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ పి. సదానందం తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరుతోంది.

# పెట్ బషీరాబాద్‌లో అల్లరి మూకల వీరంగం

**పోలీసులకు వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు**
**నిత్యం మందు బాబుల అల్లరి.. బైకులు, కార్ల ధ్వంసం**
**పెట్రోలింగ్ పెంచాలని సిఐకి విజ్ఞప్తి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18, (వార్తాప్రభ) :** పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అల్లరి మూకల ఆగడాలు మితిమీరి పోతున్నాయని, వెంటనే పెట్రో లింగ్ పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శనివారం సాయంత్రం అసోసియేషన్ అధ్యక్షుడు కుంట సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ ఎర్రి భాస్కర్ రెడ్డి కలిసి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) కి ఫిర్యాదు అందజేశారు.

**రోడ్లపై మందు బాబుల హంగామా** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అల్లరి మూకలు రోడ్లపై మద్యం తాగి బీభత్సం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లరి మూకలు రోడ్డు పక్కన పార్క్ చేసిన బైకులను ధ్వంసం చేయడమే కాకుండా ఎత్తుకెళ్తున్నారని, కార్ల అద్దాలను పగలగొడుతున్నారని వివరించారు. ఎస్.ఆర్ డిజి స్కూల్ గ్రౌండ్‌లో నిత్యం మద్యం బాటిళ్లు కనిపిస్తున్నాయని, బస్సుల చాటున కూర్చుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**సెలవుల వేళ దొంగతనాల భయం** వేసవి సెలవుల దృష్ట్యా చాలామంది తమ ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్తున్నారని, అటువంటి ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి రాత్రి పూట పెట్రోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేయాలని, కాలనీల్లో నిఘా పెంచాలని సిఐని కోరారు. బాధితుల ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన సిఐ, పెట్రోలింగ్ పెంచుతామని హామీ ఇచ్చారు.


# బిజెపి ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత వి జగదీశ్వర్ గౌడ్ ఆగ్రహం

**నాయకులు కార్యకర్తలతో దీక్షకు దిగిన జగదీశ్వర్ గౌడ్**





**చందానగర్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ):**బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో చందానగర్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు.తెలంగాణ చరిత్ర, ప్రజల త్యాగాలను అవమానించే వ్యాఖ్యలను ఖండించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎడిటోరియల్

## 1996 టు 2026.. మహిళా బిల్లు.. మారని చరిత్ర!

రిజర్వేషన్ బిల్లు మరోసారి పార్లమెంటులో వీగిపోయింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచనతో పార్టీలు అన్నీ ఏకీభవిస్తున్నట్లు ప్రకటిస్తున్నా, బిల్లు సభలోకి వచ్చే సరికి రాజకీయ కారణాలతో విభేదిస్తున్నాయి. దీంతో ఏళ్లు గడుస్తున్నా, మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడం లేదని అంటున్నారు. నిజానికి మహిళా రిజర్వేషన్ అంశాన్ని మన రాజ్యాంగం రూపొందించిన సమయంలోనే ఆలోచన చేశారు. కానీ ఆచరణ సాధ్యపడలేదు. అలా మొదట్లోనే బ్రేక్ పడిన మహిళా రిజర్వేషన్ అంశం 78 ఏళ్లు కావస్తున్నా ఆచరణలోకి రావడం లేదు. మళ్లీ వర్షాకాల సమావేశాల్లో బిల్లు? ఇక తాజాగా మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తున్నట్లు గురువారం రాత్రి కేంద్రం ప్రకటించింది. గెజిట్ కూడా విడుదల చేసింది. అయితే సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో రిజర్వేషన్ల అమలు ప్రక్రియ నిలిచిపోయినట్లే అంటున్నారు. అయితే కేంద్రం విడుదల చేసిన గెజిట్ ను అమలు చేయాలంటే ఆరు నెలల సమయంలో ఎప్పుడైనా చట్టం చేయొచ్చునని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. దీంతో వచ్చే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో బిల్లును మళ్లీ ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోందని చెబుతున్నారు. దీంతో 30 ఏళ్ల చరిత్రను తిరగరాసేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వం చాలా పట్టుదల ప్రదర్శిస్తోందని చెబుతున్నారు. ఆ లింకుతోనే బ్రేక్ మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్ బిల్లుకు లింకు పెట్టడంతోనే కేంద్ర ప్రతిపాదన పట్టాలెక్కలేదని విశ్లేషిస్తున్నారు. అయితే మహిళా రిజర్వేషన్ల కోసం ఎప్పుడూ ఏదో ఒక ఆటంకం కలుగుతుండటమే రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగ రచన సమయంలోనే చట్టాన్ని ఆమోదించలేకపోయిన తర్వాత 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉండగా మళ్లీ తెరపైకి తెచ్చారు. అప్పట్లో 13 పార్టీలతో కూడిన యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వంలో పలు పార్టీల నేతలు సుముఖంగా లేకపోవడంతో సభలో గందరగోళం నెలకొని బిల్లు ఆమోదం పొందలేకపోయింది. ఓబీసీ ప్రాతినిధ్యం లేకపోవడమే సమస్య అప్పుడే మహిళా బిల్లు సమీక్షించడానికి సీపీఐ నాయకురాలు గీతా ముఖర్జీ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ బిల్లును అధ్యయనం చేసి 'చట్టసభల్లో మహిళలకు దాదాపు మూడో వంతు రిజర్వేషన్' అనే పదం బదులుగా మూడో వంతుకు తగ్గకుండా రిజర్వేషన్ అనే పదం చేర్చాలని సూచించింది. అదేవిధంగా రాజ్యసభలో కూడా ఇవ్వాలని, ఓబీసీలకూ ప్రాతినిధ్యం ఇవ్వాలని పేర్కొంది. వీటిని చేర్చి కొత్త బిల్లు తీసుకువచ్చినా 1996లో ఏకాభిప్రాయం సాధించలేకపోయారు. బిల్లులో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నట్లే ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని సూచనలతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. వాజపేయి నుంచి మోదీ వరకు ఇక 1998 నుంచి 2004 వరకూ కొనసాగిన వాజపేయి సారథ్యంలోని ఎన్డీఏ సర్కారు హయాంలో మహిళా బిల్లు ఆమోదం కోసం పలు ప్రయత్నాలు జరిగాయి. 1998 జులై 13న లోక్ సభలో న్యాయశాఖ మంత్రి తంబిదురై మహిళా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యంలోని ఆర్జేడీ, ములాయంసింగ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాదీ పార్టీ సభ్యులు తీవ్ర గందరగోళం సృష్టించారు. ఓబీసీ కోటా లేకుండా మహిళా బిల్లును ఆమోదించే ప్రశ్నేలేదని తేల్చిచెప్పారు. అదే ఏడాది డిసెంబరులో బిల్లు తెచ్చే ప్రయత్నాలను లోక్ సభలో మమతా బెనర్జీ గట్టిగా అడ్డుకున్నారు. బీఎస్పీ, ముస్లింలీగ్ తదితర పార్టీలు కూడా బిల్లును సమర్థించలేదు. పాలకపక్షంలోని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా విభేదించినట్లు గుర్తు చేస్తున్నారు. ఇక వాజ్ పేయి రెండోసారి ప్రధాని అయ్యాక 1999లో మరోసారి బిల్లును తీసుకురాగా, ఎస్పీ, బీఎస్పీ, ఆర్జేడీ సభ్యులు గట్టిగా వ్యతిరేకించారు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా వాజపేయి 2000, 2002, 2003 ఏడాదిల్లో కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో వాజపేయి ప్రభుత్వం మహిళా బిల్లును ముందుకు తెచ్చే ప్రయత్నాలు చేశారు. కానీ సఫలం కాలేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే క్రమంలో వాజపేయి తర్వాత ప్రధానిగా పీఠమెక్కిన మన్మోహన్ సింగ్ కూడా మహిళా రిజర్వేషన్ తీసుకురావాలని ప్రయత్నించారు. 2004లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదిలోనే ఈ దిశగా అడుగులు వేసినా, ఆర్జేడి తదితర భాగస్వామ్య పక్షాల అభ్యంతరాలతో అమలు సాధ్యం కాలేదు. 2008లో మన్మోహన్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం మరోమారు ప్రయత్నించినా ఫలించలేదు. 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్ సభ ఆమోద ముద్ర పడలేదు. చట్టమైనా అమలు అసాధ్యమా? ఇక ప్రధాని మోదీ సారథ్యంలో 2023లో కొత్త పార్లమెంటు భవనంలో ప్రత్యేక సమావేశాలు జరిపి మహిళా బిల్లును ప్రవేశపెట్టారు.

# పెద్దయ్య హితోక్తులు



పిల్లకు చదువుతో పాటు
నేర్పాలి సంస్కారము
ఇక ఉండదు తడబాటు
వెలుగుమయమే జీవితము
బాలలకు మనోధైర్యము
నింపాలి గుండెల్లో
ఏమాత్రం పిరికితనము
ఉండరాదు బ్రతుకుల్లో
భరతమాత గొప్పతనము
తెలుగుభాష చక్కదనము
అడుగడుగునా తెలపాలి
భువిలో చాటి చెప్పాలి
తల్లిదండ్రుల విలువను
పెద్దల యెడల గౌరవమును
అణువణువూ ఉండాలి
పిల్లలకు స్ఫూర్తినివ్వాలి

**-బాలబంధు గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, సెల్ :9966414580

# ఇంటర్ విద్యార్థిని విద్యార్థుల విజయోత్సవ వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాతబస్తీలోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఇంటర్ విద్యార్థినీ విద్యార్థుల విజయోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా వైద్యశాల డాక్టర్ శ్రావణ్ ప్రముఖ వ్యాపారవేత్తలు మరియు గోవు సంరక్షణ సభ్యులు వినోద్ రాజ్ పురోహిత్, హరి సింగ్, పాల్గొని సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గొడ్డంటి సాయి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ ఎంతోమందికి ఆదర్శనీయమని పోలీస్ డిపార్ట్మెంట్లో చిరు ఉద్యోగి అయినప్పటికీ ఎన్నో సమస్యలు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పేద విద్యార్థుల, అనాథల,వృద్ధుల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మరియు దివ్యాంగులకు పూర్తి సేవ భావాలతో అందరి సాయంతో సహాయ సహకారాలు అందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ క్రమంలో సంస్థలో చదువుకున్న మరియు సహాయం పొందిన 9 మంది విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఉత్తీర్ణు కాగా వారికి అతిథులు శాలువాలు కప్పి అభినందించి ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు కూడా పది మందికి సేవ అందించాలని సూచిస్తూ సంస్థ సభ్యులను సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తూ మరెన్నో విద్యార్థులను ఈ సంస్థ ద్వారా ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు జయలక్ష్మి, గౌతం, భవాని ,ప్రత్యేకంగా అభినందించారు. మరియు అతిథులు విద్యార్థిని విద్యార్థులతో గోవు విశిష్ట గురించి వివరించారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతిని అందించారు. అనంతరం సంస్థ సభ్యులు అతిథులు విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి స్వీట్లు పంచుకున్నారు. సంస్థకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలంటే దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# నిరాకార పరబ్రహ్మ తత్వం పరమేశ్వరుడు

### మాత శివానంద సరస్వతి





**చెరుకుపల్లి మండలం ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానంలో పంచాహ్నిక దీక్షతో ఐదు రోజులు పాటు జరుగుతున్న మహా కుంభాభిషేకం మూడో రోజుకు చేరుకుంది. శనివారం చైతన్య తపోవనం శ్రీ శివ కేశవ పీఠాధిపతులు శ్రీ మాత శివానంద సరస్వతి ముఖ్య అతిథిగా పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ గోవులవాడ గోవాడలో స్వయంభుగా వెలసిన భోళా శంకరుడు గా తక్షణమే కోర్కెలు తీర్చే దయామయుడుగా లింగ రూపంలో నిరాకార పరబ్రహ్మ తత్వాన్ని సూచించే పరమేశ్వరుడని మహా కుంభాభిషేకము తో మహా శక్తివంతుడుగా మన అందరిని అనుగ్రహిస్తాడని ఈ కార్యక్రమంలో పాల్గొనటం మనందరి అదృష్టం అన్నారు. ఈరోజు ఆలయ అర్చకులు చావాలి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో వీరభద్ర ఖడ్గములతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వీరపద్ద భద్ర ఖడ్గములు చదివి భక్తులను అలరింపజేశారు. ఆలయ చైర్మన్ పావులూరి రమేష్ భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించాల్సిందిగా తెలియజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మంతెన విఠల్ శ్రీనివాస వర్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు. మాజీ చైర్మన్ పావులూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ మండవ రమేష్,ఉప్పల పద్మ, నన్నపనేని పద్మ ,ఉప్పల అరుణ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జలం జీవనాధారం... దానిని మనం పరిరక్షించుకోవాలి

### విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 : (వార్తా ప్రభ ప్రతినిధి)**జలం జీవనాధారం అని, దానిని మనం పరిరక్షించుకోవాలని విజయవాడ నగరపాలకు సంస్థాదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఉదయం పున్నమి ఘాట్ భవానిపురం లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడమే కాకుండా ప్రజల్లో స్వచ్ఛత వైపు మెరుగైన అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నామని తెలిపారు. ఈ నెలలో ప్రధాన అంశమైన జల ధార, జల హారతి గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అందులో భాగంగా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో నగరంలో ప్రవహించే నది, కాలువలు కలుషితం చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వర్షపు నీరుని ఇంకుడు గుంతలతో మనం ఎలా వాడుకోవచ్చు, భూగర్భ జలాలను ఎలా సంరక్షించుకోవాలి, వాడుక నీటిని శుద్ధి చేసిన తర్వాత వాటిని ఎలా ఉపయోగించుకోవాలి వాటి అంశాలపై ఈ కార్యక్రమంలో అక్కడ వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి. రమ్య కీర్తన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంపాక్టర్ బిన్నులు నిండిపోయేంతవరకు ఉంచొద్దు

### ప్రజా ఆరోగ్య సిబ్బందితో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సమీక్ష సమావేశం






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాంపాక్టర్ బిన్నులలో 75%తో నిండిన వెంటనే వాటిని వెహికల్స్ తో తొలగించాలని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో ప్రజా ఆరోగ్య విభాగం శాఖధిపతి డాక్టర్ కె. అర్జునరావు సిబ్బందితో నగర పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు మాట్లాడుతూ 100% డోర్ టూ డోర్ కలెక్షన్ జరగాలని, ప్రతిరోజు సైడ్ కాలువలలో పూడికలు తీయాలని, కంపాక్టర్ బీన్స్ లో 75% వ్యర్థాలు నిండిన వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లతో 50 శాతం ఏర్పాట్లను ప్రోత్సహించాలని, ప్రస్తుతం నాలుగు ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ అమలులో ఉండగా మిగతావి కూడా అదేవిధంగా ప్రోత్సహించాలని అన్నారు. సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైరుహాజరు కాకూడదని ఆఫీస్ వారి అనుమతితోనే సెలవు తీసుకోవాలని, వ్యాపారస్తులు రోడ్డుపైన వ్యర్థాలను పారివేయకుండా అవగాహన కల్పించే విధంగా శానిటరీ ఇన్స్పెక్టర్ చర్యలు తీసుకోవాలని, ప్రతి షాప్ ముందు వారు చెత్తబుట్టను ఏర్పాటు చేసే విధంగా వాళ్ళకి తెలియపరచాలని లేనిచో అపరాధ రుసుము విధించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేనిదే వ్యాపారం చేయకూడదని, ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తీసుకున్నవారు క్రమ తప్పకుండా రెన్యువల్స్ చేయించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రధాన రహదారులలో పరిశుభ్రపరిచే సమయంలో వారి రక్షణ దృశ్య రెడ్ కోన్స్ వాడాలని, యూనిఫామ్ హ్యాండ్ గ్లౌజెస్ కచ్చితంగా ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ లో ఎక్కడ లోపం ఉండరాదని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చెత్తను ఇంటి వద్దనే వేరుచేసి ఇవ్వమని ప్రజలను అవగాహన కల్పించాలని, డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేసి దోమలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యం ఎల్ ఆయిల్ స్ప్రే క్రమ తప్పకుండా చేయాలని, కాలువలో గుర్రపు డెక్కలను తొలగించాలని అన్నారు. ప్రతి వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా ఉందా లేదా అని పరిశీలించాలని, ప్రతి ప్రైవేట్ ఆర్ ఓ ప్లాంట్ నీటి పరీక్షలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. ప్రజలకు వీధి కుక్కల నుండి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వార్డ్ కమిటీ సభ్యుల సమన్వయం తో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాసన్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, శానిటరీ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థ సారథి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 ;(వార్తా ప్రభ ప్రతినిధి)**శనివారం ఉదయం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారినిదర్శించుకున్నారు.అర్చకులు, వేదపండితులు ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె శీనానాయక్ ఆధ్వర్యంలో మంత్రివర్యులను స్వాగతించారు.శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం మంత్రివర్యులకు జన్మదినం సందర్భంగా వేదపండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.ఆలయ కార్యనిర్వహణాధికారి శీనానాయక్ అమ్మవారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ వెలగపూడి శంకరబాబు, ఉప ప్రధాన అర్చకులు బి. శంకర శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో 20న డిలిమిటేషన్ పై చర్చా కార్యక్రమం

**గుంటూరు టౌన్ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన "డిలిమిటేషన్– రాజ్యాంగం–రాజకీయ సవాళ్లు" అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు ఎన్. గురుదత్, అవధానులహరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు 2/2 బ్రాడీపేట లోని బాలనంద కేంద్రం హాల్లో నిర్వహించే ఈ చర్చా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కె. ఎస్ .లక్ష్మణరావు పాల్గొంటారన్నారు . చర్చ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి. సేవ కుమార్,కోశాధికారి పి.ఎస్. మూర్తి ,అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ,జన చైతన్య వేదిక అధ్యక్షులు వి. లక్ష్మణ రెడ్డి, కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డిపలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారన్నారు.

# నది ప్రవాహాలను కలుషితం కాకుండా చూసుకోవడం మన బాధ్యత

### సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నది ప్రవాహాలను కలుషితం కాకుండా చూసుకోవడం మన బాధ్యత అని సెంట్రల్ నియోజ కవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఎంకే బేగ్ స్కూల్, అజిత్ సింగ్ నగర్ లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని రాష్ట్రం మొత్తం పండగల చేస్తోందని, ప్రజలకు కేవలం స్వచ్ఛతే కాకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పిస్తున్నారని అన్నారు. జలధరను జల హారతి ఇచ్చి సంరక్షించుకోవాలి అంటే వనరులను కలుషితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో వర్షపు నీటిని ఇంకుడు గుంటలతో పరిరక్షించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ డ్రైనేజ్ వల్ల ప్రతి ఒక్కరు ఇంటిలో ఉన్న వాడుక నీరుని శుద్ధి చేసి మరల వినియోగించేలా సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా చర్యలు తీసుకుంటుందని పూర్తి స్థాయిలో ప్రజలందరూ వాడుక నీరును శుద్ధి చేసేలా మినీ ఎస్టిపిల కోసం కూడా ప్రణాళికలను సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సిడిఓ జగదీశ్వరి, ఎంకే బేగ్ స్కూల్ హెడ్ మాస్టర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

# నెలల బాలుడు కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు.



**మచిలీపట్నం ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా పరిధిలోని పెనమలూరులో చోటుచేసుకున్న 10 నెలల బాలుడు కిడ్నాప్ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రెస్ మీట్లో వివరాలు వెల్లడించారు. ఎస్పీ తెలిపిన ప్రకారం, కిడ్నాప్‌కు గురైన బాలుడిని కేవలం 24 గంటల్లోనే సురక్షితంగా రక్షించి తల్లికి అప్పగించామని తెలిపారు. ఈ కేసును ఛేదించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమన్వయంతో పని చేయడం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని యూసీ టీ స్టాల్ వద్ద బిక్షాటన చేస్తున్న మాదాసు సుమమ్మను ఇద్దరు వ్యక్తులు, ముగ్గురు మహిళలు పాత బట్టలు ఇస్తామంటూ నమ్మించి ఆటోలో తీసుకెళ్లారు. అనంతరం కంకిపాడు ఫ్లైఓవర్ సమీపంలో ఆమె వద్ద ఉన్న 10 నెలల బాలుడిని అపహరించారు.ఈ కేసు విచారణలో గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటైన బృందాలు సీసీ కెమెరా ఫుటేజీ, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కేసులో గంజాల వెంకట శ్రీనివాసరావు, షేక్ రెహానా, కొమిర కాళీ నిందితులుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఎస్పీ నగదు రివార్డు అందించారు. పోలీసుల సమయోచిత చర్యలతో బాలుడు సురక్షితంగా తిరిగి తల్లి ఒడికి చేర్చారు.

# కేసుల సత్వర పరిష్కారానికి మీడియేషన్ సెంటర్ ను ఉపయోగించుకోండి.

**కృష్ణాజిల్లా ఇన్చార్జి జిల్లా జడ్జి గాజుల వెంకటేశ్వర్లు.**

**మచిలీపట్నం ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోజు రోజుకి పెరిగిపోతున్న కేసుల సత్వర పరిష్కారానికి మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కృష్ణాజిల్లా ఇన్చార్జి జిల్లా జడ్జి జిల్లా పోక్సోకోర్టు న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కృష్ణా జిల్లా కోర్టు ప్రాంగణం లో న్యాయ సేవా సదనం లో న్యాయమూర్తులు న్యాయవాదులు మీడియేటర్స్ కక్షిదారులతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కారానికి న్యాయవాదులు పూర్తి సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు. మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఉభయ పార్టీలకు సమయము, డబ్బు ఆదాఅవుతుందని, కోర్టులు పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా




మీడియేషన్ సెంటర్ యొక్క ప్రాముఖ్యత జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పెరిగిందని అన్నారు. జిల్లా న్యాయసే వాధికారి సంస్థ కార్యదర్శి కే.రామకృష్ణయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు హైకోర్టు దేశ స్థాయిలో మీడియేషన్ ద్వారా అత్యధిక కేసులు పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.కృష్ణా జిల్లా వ్యాప్తంగా విజయవాడ తో సహా 98 మంది మీడియేటర్లు ప్రత్యేక శిక్షణ పొంది ఉన్నారని వారి ద్వారా గతంలో 2000 కేసులు పరిష్కారం చేసినట్లు తెలియజేశారు. కమర్షియల్ యాక్ట్ చట్ట ప్రకారం దాఖలు చేసే కేసులన్నీ కూడా ముందస్తుగా ప్రీ మీడియేషన్ కేసులుగా దాఖలు చేసుకోవాలని అన్నారు. న్యాయమూర్తులు న్యాయవాదులు సమన్వయంతో మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని అన్నారు. మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ సి హెచ్. యుగంధర్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, సీనియర్ న్యాయవాదులు గరిమేళ్ళ ప్రభాకర్ రావు, గంజి నాగేంద్రరావు మీడియేషన్ పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎస్.సుజాత బార్ అసోసియేషన్ కార్యదర్శి శయన సుధాకర్ న్యాయమూర్తులు న్యాయవాదులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలి

**ఆర్ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫిజురియంబర్స్ మెంట్ బకాయిలు 6400 కోట్లు తక్షణమే విడుదల చేయాలని రైట్స్ ఫర్ యూత్ అండ్ స్టూడెంట్స్ ఫోరమ్ ఆర్ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు కోరారు.స్థానిక గాంధీనగర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల కాలంలో ఒక్కసారి మాత్రమే ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చారని ఇంకా సుమారుగా 7 క్వార్టర్స్ బకాయిలు 6400 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు .ఒక పక్క రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫీజులు అడిగిన కాలేజీల వివరాలు ఇవ్వండి చర్యలు తీసుకుంటామని చెప్తున్నా కూడా విద్యాసంస్థలు యాజమాన్యాలు అండర్ టేకింగ్ లెటర్స్ తీసుకోవడం తో పాటు ఫీజు చెల్లించక పోతే పరీక్షలకు, ల్యాబ్ లకు అనుమతించమని విద్యార్థులను వేధిస్తున్నటువంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని, విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు ఏవీ..చామల లక్ష్మారెడ్డి ఆర్ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగియక ముందే కొన్ని విద్యాసంస్థలు, పాఠశాలలు,కాలేజీలు, యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్ లు నిర్వహిస్తున్నారని పిఆర్ ఓ ల ద్వారా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ రాయితీలు కల్పిస్తామంటూ మభ్యపెడుతూ తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేయడం జరుగుతుందనీ ఒక సంస్థ పేరుతో అనుమతి పొంది బ్రాంచీలను నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం జరుగుతున్న అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నారని అన్నారు. సంబంధిత విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్ వై ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పటమట నరేష్, రెమల్లి రవీంద్ర బాబు, సోమయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లపై కేంద్రానిది 'రాజకీయ కపట నాటకం'

## ఇది ముమ్మాటికి బీజేపీ కుట్రే

**ఏ ఐ వై ఎఫ్ నేత గంట మమత**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును (అఖిల భారత యువజన సమాఖ్య) జాతీయ సమితి సభ్యురాలు గంట మమత తీవ్రంగా ఖండించారు. నిన్న జరిగిన పరిణామాలను గమనిస్తే ఎవరు, ఏ రాజకీయ పార్టీ మహిళా రిజర్వేషన్ ను వ్యతిరేకించటం లేదు కేవలం బిల్లు ప్రవేశపెట్టిన సందర్భాన్ని మాత్రమే వ్యతిరేకించారు. బోడి గుండుకి బట్టతలకు ముడి పెట్టిన చందంగా డిలిమిటేషన్ , జనగణనకు ముడి పెడుతూ ఉమ్మడి బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చి డిలిమిటేషన్ విధానంపై వ్యతిరేకంగా జరిగిన ఓటింగ్ ప్రక్రియలో గెలవకపోతే మహిళా రిజర్వేషన్ బిల్లుని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని సిగ్గు లేకుండా ప్రచారం చేస్తూ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని ఆమె అన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున విధానం కేవలం మహిళా బిల్లు అమలును జాప్యం చేసేలా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలలో భాగమే అని ఇది ముమ్మాటికి మహిళా లోకాన్ని వంచించడమేనని ఆమె ధ్వజమెత్తారు.?ఈ సందర్భంగా ఆమె విడుదల చేసిన ప్రకటనలోని ?బిజెపి ద్వంద్వ వైఖరి: "మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే మోదీ ప్రభుత్వం, తీరా ఓటింగ్ సమయానికి వచ్చేసరికి కుంటి సాకులు చెబుతూ బిల్లును నీరుగార్చడం సిగ్గుచేటు. మహిళల ఓట్లు కావాలి కానీ, వారికి చట్టసభల్లో అధికారం ఇవ్వడానికి బిజెపికి మనసు రావడం లేదు."?ముమ్మాటికి ఇది రాజకీయ కుట్రే: "డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన), జనగణన పేరుతో రిజర్వేషన్లను 2029 వరకు లేదా అంతకంటే ఎక్కువ కాలం వాయిదా వేయాలని చూడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది.మహిళలకు తక్షణమే రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదు."?"దశాబ్దాలుగా మహిళలు పోరాడి సాధించుకున్న హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. పాలకవర్గాలు కేవలం ఎన్నికల స్టంట్లుగా మహిళా రిజర్వేషన్లను వాడుకుంటున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో అన్యాయానికి గురవుతున్న మహిళల అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదు."? "మహిళల పట్ల వివక్ష చూపిస్తూ, వారి రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో మహిళా లోకం బుద్ధి చెబుతుందన్నారు.

# భక్తుల సేవతో పాటు సిబ్బంది సంక్షేమమూ ప్రాధాన్యమైనదే '




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం 'ఉద్యోగుల గ్రీవెన్స్ డే' కార్యక్రమం నిర్వహించబడింది. మహా మండపం నాలుగవ అంతస్తులోని కార్యనిర్వహణాధికారి ఛాంబర్లో మధ్యాహ్నం 3 గంటల నుండి ఈ కార్యక్రమం జరిగింది.?గత కొంతకాలంగా వరుస ఉత్సవాలు, పండగలు మరియు భక్తుల రద్దీ కారణంగా సిబ్బంది అంతా భక్తుల సేవలో నిమగ్నమై ఉన్నందున ఇటీవల గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించలేకపోయామని....అయితే, భక్తుల సౌకర్యార్థం నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమం కూడా అంతే ముఖ్యమని భావించి సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు ఈవో వీకే శీనా నాయక్ తెలిపారు. అన్ని కేడర్లకు చెందిన ఆలయ సిబ్బంది ఈ గ్రీవెన్స్లో పాల్గొని, తమ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సమస్యలను నేరుగా కార్యనిర్వహణాధికారి వారికి వివరించారు.?అధికారుల హాజరు: ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ మరియు సూపరెండెంట్స్ హాజరై, సమస్యల పరిష్కారానికి అవసరమైన డేటాను అందించారు.? సిబ్బంది అందించిన వినతులను పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కార్యనిర్వహణాధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు.?ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ, "దేవస్థాన అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకమైందని, వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా మరింత మెరుగైన సేవలు భక్తులకు అందించడానికి మార్గం చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల ఏఈవోలు వారి విభాగాల్లో ఉన్న సమస్యలు గురించి ఈవో కి వివరించారు.ఉచిత బ్యాటరీ వాహనాల రాకపోకల మెరుగుదల,దేవస్థానం హాస్పిటల్ లో ఇంకా సౌకర్యాల పెంపుదల,సేవాదారుల సేవల పెంపుదల, పారిశుధ్య సేవలు మరింత మెరుగు పర్చడం గురించి తగు చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.

# నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు ఎస్ కే పి వి సొంతం..



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 18:-(వార్తా ప్రభ ప్రతినిధి)**నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు ఎస్ కే పి వి హిందూ హైస్కూల్స్ కమిటీ సొంతమని ఎస్ కే పి వి హిందూ హై స్కూల్ కార్యదర్శి కే ఎల్ వి మోహన్ రావు కొనియాడారు. 36 సంవత్సరాలుగా బయాలజీ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన సోమ భరత్ కుమార్ పదవి విరమణ కార్యక్రమం ఆ పాఠశాల ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ ఉపాధ్యక్షులు, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, డాక్టర్ గొళ్ల బాబా విజయ్ కుమార్ లతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ హైస్కూల్లో విద్యతోపాటు క్రీడలు, ఎన్సిసి, సాంస్కృతిక కార్యమాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల నియమబద్ధ ప్రణాళిక దీనికి ముఖ్య కారణం అన్నారు. అనంతరం సోమ భరత్ కుమార్ దంపతులను కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాసు, హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్రావు, కె శ్రీనివాస్, జే ఆనందకుమార్, వి.అరుణ కుమారి తదితరులు పాల్గొని కార్యక్రమాలను నడిపించారు.

# కే.ఎన్ పల్లి లో 8వ పోషణ పక్వాడా కార్యక్రమం




**చేజర్ల ఏప్రిల్ 18 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని కేఎన్ పల్లి గ్రామం నందు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు హాజరవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు తీసుకునే ఆహారంలో విటమిన్లు ప్రోటీన్లు పిండి పదార్థాలు అన్ని రకాల పోషక విలువలు ఉండే పాలు గుడ్లు ఆకుకూరలు లాంటివి ఆహారంలో ఉండేటట్లు కుటుంబ సభ్యులందరూ చర్యలు చేపట్టాలని సూపర్వైజర్ ఎం పద్మ తెలిపారు.3 సంవత్సరాల లోపు తల్లులందరికీ డెమో చేసి చూపించడం జరిగింది.ప్లాస్టిక్ డబ్బాలు కవర్లలో ఆహారం పదార్థాలు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు అంగన్వాడీ కేంద్రంలో 3నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పించబడునని తెలిపారు.ప్రీస్కూల్ మీద అవగాహన కలిగించడం జరిగింది. ఎమ్ఎల్ హెచ్ పిమాధురి ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఉలవపల్లి కొండ పోరంబోకు స్థలాలు ఆక్రమణ

- సుమారు 30 నుండి 40 ఎకరాలు కబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాలు
- గత ప్రభుత్వంలో పట్టించుకోని రెవెన్యూ అధికారులు..
- ఆక్రమిత కొండ పోరంబోకు స్థలాలు విడిపించాలి - ప్రజలు
- ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్










**చేజర్ల ఏప్రిల్ 18 (వార్తాప్రభ)**నెల్లూరు జిల్లాలోని చేజర్ల మండలంలోని ఉలవపల్లి కొండపోరంబోకు స్థలం సర్వే నంబర్ 124 లో దాదాపు 333 ఎకరాలు కొండపోరంబోకు ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. అయితే ఇందులో గతంలో కొంత స్థలం జగనన్న లేఅవుట్ల కింద చేజర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇల్లు ప్లాట్లు ఇవ్వడం జరిగినది.అలాగే దానికి ఎదురుగా ఉన్న కొండ పోరంబోకు స్థలంలో ఉలవపల్లి గ్రామ ప్రజల లబ్ధిదారులకు ఇళ్ల ఫ్లాట్లు గతంలో ఇవ్వడం జరిగినది.అలాగే ఇదే సర్వే నంబర్ లో ఎక్స్ మిలిటరీ సంబంధించిన ముగ్గురు వ్యక్తులకు మూడు ఎకరాలు చొప్పున వారికి ప్రభుత్వమే గతంలో స్థలాలు ఇవ్వడం జరిగినది.ఇది ఇలా ఉండగా ఈ 124 సర్వే నెంబర్ లో దాదాపు 333 ఎకరాల్లో 30 నుండి 40 ఎకరాలు వరకు కొండ పోరంబోకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికావడం జరిగినది.పెద్ద మొత్తంలో ఒక్కొక్కరు 10 ఎకరాలు 5 నుండి 7 ఎకరాలు చొప్పున చదును చేసుకుని ఆక్రమించి వారి కబంధహస్తాలలో బంధించుకోవడం జరిగింది.వారి చేతులలో చిక్కుకున్న సంగతి అందరికీ తెలిసినదే అయితే ఈ ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాలు కబ్జాకి గురవుతుంటే గతంలో పనిచేసిన రెవిన్యూ యంత్రాంగం నిద్రా వ్యవస్థలో ఉండగా ఈ పని జరిగిందని ప్రజలు వాపోతున్నారు.ఈ ప్రభుత్వ స్థలాలు ఆ కబ్జాదారుల కబంధహస్తాల నుండి విడిపించే శక్తి ప్రభుత్వ యంత్రాంగానికి లేకపోవడంతో ప్రజలకు రెవెన్యూ వ్యవస్థ పై పూర్తిగా నమ్మకం పోయింది.ఓ వ్యక్తి అయితే దాదాపు 10 ఎకరాలు చదును చేసుకుని ఆక్రమించుకుంటే ఇంకో వ్యక్తి 6 నుండి 7 ఎకరాలు లోపల ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాలను ఆక్రమించుకోవడం అలాగే ఇంకో వ్యక్తి ఏకంగా 10 ఎకరాలు ఆక్రమించుకొని చదును చేసుకుని అందులో జామాయిల్ వేసుకోవడం విడ్డూరం కలిగించే విధంగా ఉంది.ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడం ప్రభుత్వం బాధ్యత కాదా అని ప్రజలు ప్రభుత్వ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీని మీద ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆ కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ఆక్రమిత కొండ పోరంబోకు స్థలాలు విడిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాలు కనుమరుగయ్యే అవకాశం ఎక్కువగానే ఉన్నాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి అవుతుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూడటం ఏమాత్రం తగదని వెంటనే విచారణ జరిపి ఆ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిత వ్యక్తుల నుండి ప్రభుత్వం స్వాధీనం పరుచుకొని ప్రభుత్వ స్థల బోర్డులను ఏర్పాటు చేయాలని ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# క్యాన్సర్ బాధితుడికి అండగా నిలిచిన మైత్రి ఫౌండేషన్.



**మచిలీపట్నం ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక చింతకుంటపాలెం (జమ్మలమడుగు స్ట్రీట్) నిరుపేద చేనేత కార్మికుడు నాసిక వెంకటేశ్వరరావు కి మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ బాసటగా నిలిచింది. గత కొంతకాలంగా గొంతు క్యాన్సర్తో బాధపడుతున్న ఆయనకు, ఒక నెలకు సరిపడా మందుల ఖర్చు నిమిత్తం ?8,000/- ఆర్థిక సహాయాన్ని శనివారం ఫౌండేషన్ ప్రతినిధులు అందించారు. ప్రస్తుతం విజయవాడలోని నాగార్జున క్యాన్సర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వెంకటేశ్వరరావుకి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందుతున్నప్పటికీ, మందుల కోసం ప్రతి వారం సుమారు ?2,000/- ఖర్చవుతోంది. కేవలం ప్రభుత్వ పెన్షన్పైనే ఆధారపడి బతుకుతున్న ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన మైత్రి ఫౌండేషన్, తక్షణ సాయంగా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఇచ్చారు. కష్టాల్లో ఉన్న పేదలకు తోడుగా నిలవడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా అధ్యక్షుడు వేణు కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి రాధాకృష్ణ, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్, గౌరవ సభ్యులు మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర.



**మచిలీపట్నం ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో జిల్లా సర్వజన ఆసుపత్రిలో "స్వచ్ఛ్ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందన వచ్చింది.ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి ఆసుపత్రి పరిసరాలు రోగులు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాలను శుభ్రపరిచారు. చెత్తను తొలగించడం మాత్రమే కాకుండా, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి, పరిశుభ్రత పాటించాలి అనే సందేశాన్ని ప్రజలకు వివరించారు. అలాగే, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఆసుపత్రి వెలుపల ర్యాలీలు నిర్వహించి, నినాదాలతో సందేశాలు ఇచ్చారు. "పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం" అనే భావనను ప్రతి ఒక్కరికీ చాటి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించడమే కాకుండా, ప్రజల్లో కూడా శుభ్రతపై చైతన్యం పెరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ తెలిపారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ శ్రీనివాస్, నాయక్ ,ఆర్ ఎం ఓ నిరంజన్ డాక్టర్లు, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహణ



**సంగం ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆత్మకూరు సీడీపీఓ ఆదేశాల మేరకు సంగం మండలంలోని దువ్వూరు సెక్టార్లోని గాంధీ జనసంగం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తగినంత పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.పోషకాహార లోపం వల్ల వచ్చే సమస్యలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు.చిన్నారులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని జంక్ ఫుడ్కు అలవాటు పడకుండా చూడాలని సూచించారు.గర్భిణీలు బాలింతలు సమతుల ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండి రక్తహీనత సమస్యలను నివారించవచ్చని చెప్పారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి,మ అంగన్వాడీ టీచర్లు పద్మ భాగ్యలక్ష్మి తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# నీటి వినియోగంపై అవగాహన ర్యాలీ



**సంగం ఏప్రిల్ 18(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం తహశీల్దారు కార్యాలయంలో మూడో శనివారం సందర్భంగా తహశీల్దారు అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నీటి వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.వేసవి కాలంలో నీటిని ఆదా చేయాల్సిన అవసరంపై ప్రజలకు వివరించారు. ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేసి నీటి సంరక్షణపై సందేశం ఇచ్చారు.అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా కార్యాలయ ఆవరణలో అధికారులు సిబ్బంది చీపుర పట్టి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నీటి సంరక్షణతో పాటు పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ పేర్కొన్నారు.నీటిని పొదుపు చేయడం వలన ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు బ్రహ్మయ్య ఆర్ఐ సల్మా ఏఎస్ఓ ప్రసాద్ వీ ఆర్వో లు సిబ్బంది పాల్గొన్నారు.

## పవిత్ర సంగమం పూర్వవైభవానికి కృషి

### నీటి సంరక్షణ అందరి బాధ్యత

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** పవిత్ర సంగమం పూర్వవైభవానికి కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వసంతతో పాటు జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర సంగమం ప్రాంతంలో ఎన్టీటీపీఎస్ సీఎస్ఆర్ నిధులతో మొక్కలు పెంచి పచ్చదనం పెంపొందిస్తామన్నారు. పవిత్ర సంగమం అభివృద్ధికి సీఆర్డీయే అధికారులు, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తో మాట్లాడి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జలధార –జలహారతి కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం ప్రాధాన్యతాంశంగా తీసుకోవాలన్నారు. జలధారతో జలహారతి కార్యక్రమానికి ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలన్నారు. చెరువులు, కుంటలు, కాల్వలు పూడిక తీయాలన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భ జలాల మట్టం పెంచాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్తాఫ్ బాబా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం పాస్టర్స్ ఫెలోషిప్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** పుట్టినరోజు జరుపుకుంటున్న సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ను ఇబ్రహీంపట్నం పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా, పూలదండ తో సత్కరించి దేవుని వాక్యాన్ని బహుకరించారు. గ్రేస్ మినిస్ట్రీస్ ఫాదర్ ఎలీషా మాట్లాడుతూ అల్తాఫ్ బాబా అందరివాడని, మత గురువులకు ఆంధ్ర సింహం లాంటివారని ప్రశంసించారు. ఆయన సేవలు ఎంతో అభినందన ఏమని, ప్రభు ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తెలిపారు. అనంతరం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షురాలు బాలరాజు అల్తాఫ్ బాబా దేవుని ఆశీస్సులు ఉండాలని, ఇదేవిధంగా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ప్రార్థించారు.

## బడి పిలుస్తుంది.. పిల్లలందరు బడిలో ఉండాలి

**- బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పిద్దాం.. బంగారు భవితకు బాటలు వేద్దాం**

**- ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. విద్యా శాఖ, సమగ్రశిక్ష అధికారులతో కలిసి బడి పిలుస్తుంది.. ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. శనివారం కొండపల్లిలో కొండపల్లి బొమ్మల పండగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి బడి ఈడు పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలన్నారు. ఇందుకు తగిన సహాయసహకారాలు అందించాలని విద్యాశాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించి, వారి భవిష్యత్తును బలంగా నిర్మించాలన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ జరుగుతోందని.. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన ప్రభుత్వ బడి ప్రత్యేకతలపై ర్యాలీలు తదితరాల ద్వారా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర వంటి కార్యక్రమాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ఉచిత విద్యాబోధన లభిస్తుందన్నారు. స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీల ద్వారా పూర్తిస్థాయిలో డిజిటల్ విద్యాబోధన లభిస్తుందని వివరించారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ కార్యక్రమాలను, కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.రమేష్‌బాబు, సెక్టోరియల్ అధికారులు ఏవీవీ ప్రసాదబాబు, ఎస్.అశోక్‌బాబు, బి.విశ్వభారతి, సీహెచ్ శిరీషారాణి, ఎంఈవో పుష్పలత, సీఆర్‌పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు భీమా - ఆపద సమయంలో కుటుంబానికి ధీమా..



**కోడూరు, ఏప్రిల్ 18( వార్తా ప్రభ) :**ఉల్లిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా ఖాతాదారులకు కల్పించిన ప్రమాద భీమా ఆపద సమయంలో వారి కుటుంబ సభ్యులకు దీమా గా ఉంటుందని పి ఎ సి ఎస్ అధ్యక్షులు బొలిశెట్టి విఠల రావు అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పిఎసిఎస్ ఖాతాదారుడు షేరు శ్రీనివాసరావు భార్య షేరు వెంకటేశ్వరమ్మకు ప్రమాద భీమా కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కును శుక్రవారం అందజేశారు. ఉల్లిపాలెం పిఎసిఎస్ ప్రమాద భీమా వంటి సౌకర్యాల ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు బడే శ్రీనివాసరావు విశ్వనాథపల్లి ప్రభుదాస్ సీఈఓ మత్తి అర్జునరావు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కేశినేని చిన్ని 'ప్రజాదర్బార్'కు జననీరాజనం.

**● 42వ డివిజన్‌లో జరిగిన 18వ ప్రజాదర్బార్ ● ప్రజల వినతులు స్వీకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధులు ● డూండి రాకేష్, ఎం.ఎస్. బేగ్ ● సమస్యల పరిష్కారానికి అధికారులకు స్పాట్ ఆర్డర్స్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాదర్బార్' కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం 42వ డివిజన్ పరిధిలో నిర్వహించిన 18వ ప్రజాదర్బార్కు బాధితులు, సామాన్య ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎంపీ చిన్ని ప్రాతినిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మరియు ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**సమస్య ఏదైనా.. పరిష్కారం ఇక్కడే!** ఈ ప్రజాదర్బార్‌లో ప్రధానంగా నివేశన స్థలాలు, రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, డ్రైనేజీ సమస్యలు మరియు వీధి దీపాలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతి పత్రాలను అందజేశారు. వినతులు స్వీకరించిన అనంతరం అతిథులు అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా, సకాలంలో పరిష్కారం చూపాలంటూ గట్టిగా ఆదేశించారు.

**ప్రజల మనిషి – కేశినేని చిన్ని:** ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ.. "ఎంపీ కేశినేని చిన్ని అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడు, సామాన్యుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ 18 ప్రజాదర్బార్‌లను నిర్వహించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం" అని పేర్కొన్నారు. అనంతరం ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ.. "విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ఎంపీ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చేలా ఈ వేదికు తీర్చిదిద్దారు" అని కొనియాడారు.

ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు తమ గోడు వినేవారు దొరికారని సంతోషం వ్యక్తం చేస్తూ, ఎంపీ చిన్ని కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎ౩ సీనియర్ నాయకులు కామ దేవరాజ్, క్లస్టర్ వై రామయ్య ,బీసీ సెల్ ప్రెసిడెంట్ శివాజీ ముదిరాజ్, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పితాని పద్మ , మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యిద్ అలీ,ఐటీడీపీ చైతన్య, 42 డివిజన్ ప్రెసిడెంట్ పత్తి నాగేశ్వరావు,ప్రధాన కార్యదర్శి పచ్చవా మల్లికార్జున,డివిజన్ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సాహపరిచేలా ఖిల్లాపైకి ట్రెక్కింగ్

### కొండపల్లి బొమ్మల పండుగలో భాగంగా.. ఎమ్మెల్యే వసంత, కలెక్టర్ లక్ష్మీశ ట్రెక్కింగ్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బొమ్మల మేళాలో భాగంగా శనివారం ఉదయం కొండపల్లి ఖిల్లాపైకి మెట్ల మార్గం ద్వారా హెరిటేజ్ ట్రెక్కింగ్ నిర్వహించారు. మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా రోడ్డు నుంచి మెట్ల మార్గం గుండా అటవీ ప్రాంతంలో ఎత్తయిన కొండను అధిరోహించారు. 56 ఏళ్ల వయస్సులో నడుముకు రోప్ కట్టుకుని కొండను ఎక్కి, దిగారు. జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జై అమరావతి అంటూ నినదించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో చారిత్రాత్మక కొండపల్లి ఖిల్లా ఉత్తమమైన ట్రెక్కింగ్ ప్రదేశమన్నారు. ఇది ప్రకృతి సౌందర్యం, కొండలు, ప్రాచీన కోట శిథిలాలతో సాహసికులకు అద్భుతమైన మధురానుభూతిని ఇస్తుందన్నారు. ప్రకృతి రమణీయ ప్రదేశాలలో సుదీర్ఘమైన, శ్రమతో కూడిన నడకతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందన్నారు. ప్రకృతిని ఆస్వాదించడానికి ఒక గొప్ప సాహస యాత్ర అని, చరిత్రకారులకు, సాహస యాత్రికులకు మరపురాని జ్ఞాపకాలను మిగుల్చుతుందన్నారు.

**గత ప్రభుత్వంలో కొండపల్లి కోటను నిర్లక్ష్యం...**గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కొండపల్లి కోట అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2014–19 మధ్య కాలంలో సీఎం చంద్రబాబు టీడీపీ ప్రభుత్వ హయంలో కొండపల్లి కోటకు పూర్వవైభవం తెచ్చేదిశగా అడుగులు వేశారన్నారు. రూ.6 కోట్లు వెచ్చించి లేజర్ షో ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో రూ.10 లక్షల శాసనసభ్యుడి నిధులు మంజూరు చేసి ఖిల్లాపై అభివృద్ధి పనులు చేశామన్నారు. మళ్ళీ కూటమి ప్రభుత్వ హయాంలో పర్యాటకంగా అభివృద్ధితో పాటు కొండపల్లి కోట, ఖిల్లా వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు కృషి జరుగుతోందన్నారు. కొండపల్లి ఖిల్లా సమగ్రాభివృద్ధికి, పునరుద్ధరణకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అటవీ శాఖ, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అద్భుతం కొండపల్లి వైభవోత్సవం

**● కన్నుల పండుగ బొమ్మల పండగ...● వైభవంగా ప్రారంభమైన సాంస్కృతిక వారసత్వ ఉత్సవం ● కొండపల్లి బొమ్మల ఖ్యాతిని ఖండాంతరాలకు చేర్చే గొప్ప ప్రయత్నం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ● కళగా మారిన పాణికి ముక్క..**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**హస్తకళాకారుని చేతిలో జీవం పోసుకొని రంగుల పూదోటలో విహరించిన మన అందాల బొమ్మ దేశం దాటి ప్రపంచం చూసి పులకించాలనే లక్ష్యంతో మన గర్వం మరింత ఎత్తుకు చేరాలనే ఆకాంక్షతో రాష్ట్ర పర్యాటక శాఖ, జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వద్ద కొండపల్లి బొమ్మల పండగ వైభవంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్.. గద్దె అనురాధ, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు.. స్థానిక నేతలు, అధికారులతో కలిసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎక్కడాలేని విధంగా ఏర్పాటు చేసిన కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్‌సెంటర్‌తో పాటు కొండపల్లి బొమ్మలు, తోలుబొమ్మలు, కీలుబొమ్మల స్టాళ్లను సందర్శించి.. కళాకారులతో మాట కలిపి ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మన ఘనమైన 400 ఏళ్ల చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మల వారసత్వ సంపదను కాపాడుకుంటూ భావితరాలకు వెలకట్టలేని బహుమతిగా అందించాలనే ఉద్దేశంతో ఇది మొదలు ఈ పండగను ఏటా నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో హస్తకళల అభివృద్ధికి, హస్తకళాకారుల సంక్షేమానికి కృషిచేస్తున్నామన్నారు. మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడి, కళను ప్రపంచ వ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో, ఐక్యంగా కళాకారుల సంక్షేమానికి బాటలు వేయాలనే సంకల్పంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న 200–300 మంది కళాకారులతో మెగా కార్నివాల్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**పది మందికి ఒక్కొక్కరికి రూ. 50 వేలు ప్రోత్సాహం: శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్**

కొండపల్లి బొమ్మల కళాకారులకు, కళాభిమానులకు ప్రపంచ వారసత్వ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు. కొండపల్లి ఖిల్లా.. మన చారిత్రక ఔన్నత్యానికి, శౌర్యానికి ప్రతీక అని, అదేవిధంగా కొండపల్లి బొమ్మ సంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ రెండింటినీ కాపాడుకోవాలనే గొప్ప సంకల్పంలో భాగంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి, కళాప్రియుల అభిరుచులకు తగిన విధంగా కళను కొత్త పుంతలు తొక్కించేందుకు ప్రయత్నిస్తున్నామని, వినూత్నంగా బొమ్మల డిజైన్లు రూపొందించిన కళాకారుల్లో టాప్–10 మందిని ఎంపికచేసి వచ్చే ఏడాది ఉత్సవాల్లో ఒక్కొక్కరికి రూ. 50 వేలు చొప్పున బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధికి కృషిచేస్తున్నామని, త్వరలో లేజర్ షో ప్రారంభమవుతుందని, అదేవిధంగా నడకదారితో పాటు ప్రత్యామ్నాయ రహదారి అభివృద్ధిపై దృష్టిసారిస్తున్నట్లు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. కార్పొరేట్ సంస్థల సహాయ సహకారాలను కూడా తీసుకొని అభివృద్ధికి కృషిచేయనున్నట్లు వెల్లడించారు. కొండపల్లి బొమ్మల పండగ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొండపల్లి బొమ్మల కళాకారులకు గౌరవం కల్పించి, వారు అన్నివిధాలా అభివృద్ధి పథంలో పయనించేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగస్వాములవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో జెడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు తదితరులు పాల్గొని కళలు, కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ముఖ్యమంత్రి పర్యాటక రంగ అభివృద్ధికి తద్వారా ఉపాధి సృష్టికి తీసుకుంటున్న చర్యలను తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రామ్మోహనరావు (గాంధీ), కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ఛైర్మన్ సూర్యప్రకాశ్, సొసైటీ ప్రతినిధులు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, రీజనల్ డైరెక్టర్ వైవీ ప్రసన్న, డీఈవో ఎల్.చంద్రకళ, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, మెప్మా పీడీ మురళీకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.



## వేనెల్లగడ్డ కాలనీలో దోమల నివారణపై అవగాహన: జీహెచ్ఎంసీ అధికారి కాసిఫ్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18, (వార్తాప్రభ) :** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో వేనెల్లగడ్డ కాలనీలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజిస్ట్ కాసిఫ్ తన సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించి, దోమల బెడదను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అధికారి కాసిఫ్ మాట్లాడుతూ.. నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి వ్యాధులను వ్యాప్తి చేస్తాయని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టయర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి డ్రైనేజీలు, నీటి నిల్వ ప్రాంతాలలో ఫాగింగ్ మరియు యాంటీ లార్వా ఆపరేషన్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కుంట సిద్ధిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్, బాలమల్లేష్, లక్ష్మణ్ మరియు కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మున్సిపల్ అధికారులు తీసుకుంటున్న చర్యలకు కాలనీ వాసులు మద్దతు తెలిపారు.

## ప్రణయ చిల్డ్రన్స్ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణయ చిల్డ్రన్స్ క్లినిక్ హాస్పిటల్‌ను తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు

**- ప్రతిపక్షాల ఐక్యతలో అఖిలేష్ యాదవ్ కీలక పాత్ర**



**బాపట్ల, ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకర్ల ఇష్టాగోష్టి సమావేశంలోభారతీయ ప్రతిపక్షాలు అన్ని మహిళా రిజర్వేషన్లకు అనుకూలము అని స్పష్టీకరించారు. ప్రస్తుతం ఉన్న లోక్ సభ స్థానాలు 545 ల లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయమని చెప్పారు సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ తదితరులు మహిళా రిజర్వేషన్ల లో బీసీ సబ్ కోటా ఉండవలెను అని డిమాండ్ చేశారు తప్ప మహిళా రిజర్వేషన్లకు అనుకూలము అని తెలియజేశారు. బిజెపి మాత్రం ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో లబ్ధి పొందవలెనని రాజకీయ క్రీడ ప్రారంభించినట్లు తెలియజేశారు. బిజెపి ప్రస్తుతం జరుగుతున్న జనాభా లెక్కల తరువాత డిలిమిటేషన్ అమలు అయిన తర్వాత పెరిగిన మొత్తం స్థానాలలో అనగా సుమారు 2034, 2039 హాలో జరగబోయే ఎన్నికలలో మహిళ రిజర్వేషన్లు అమలు చేయాలని వ్యూహం రచించింది బిజెపి తనకు బలం గలిగిన ఉత్తరాది తదిత రాష్ట్రాలలో సీట్ల పెంపు తనకు అనుకూలంగా ఉండే విధంగా ప్రవర్తిస్తుంది అని తెలియజేశారు. జనాభా లెక్కల ప్రాతిపదిక అనగా కుటుంబ నియంత్రణ సంక్షేమ కార్యక్రమాలు సక్రమముగా అమలు చేసిన దక్షిణ రాష్ట్రాలలో లోక్ సభ సీట్లు తగ్గుతాయి, కుటుంబ నియంత్రణ సరిగా అమలు కాని ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయి ఫలితంగా ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాల లోక్ సభ స్థానాల విషయంలో చాలా వ్యత్యాసం ఏర్పడుతుంది ఫలితంగా దక్షిణాది రాష్ట్రాలు నష్ట పోతాయని స్టాలిన్ రేవంత్ రెడ్డి విజయన్ తదితర దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు భావిస్తున్నారు ఈ విషయంలో అఖిలేష్ యాదవ్ చొరవ చూపి ప్రతిపక్షాల ఐక్యతను సాధించగలిగాడు భవిష్యత్తులో కూడా ఇటువంటి తారతమ్యాలు లేకుండా డిలిమిటేషన్ ప్రక్రియ అమలు చేయాలని ఇండియా కూటమి లోని పక్షాల మధ్య ఐక్యత సాధించడానికి అఖిలేష్ యాదవ్ చూపుట గమనార్హం ఈ సమావేశంలో సమాజవాది పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రేమవిందు



**ఎన్టీఆర్ జిల్లా,రెడ్డిగూడెం ఏప్రిల్ 18,(వార్తాప్రభ ప్రతినిధి ):** రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక మిత్రుని పుట్టినరోజు సందర్భంగా శనివారం నాడు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల వృద్ధుల డేకేర్ సెంటర్ నందు నిరుపేదలైన వారికి ప్రేమవిందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కేబుల్ నెట్ వర్క్ అధినేత చాట్ల సుందర రావు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి మీడియేషన్ సెంటర్ ను ఉపయోగించుకోండి....

## -కృష్ణాజిల్లా ఇన్చార్జి జిల్లా జడ్జి శ్రీ గాజుల వెంకటేశ్వర్లు...








**మచిలీపట్నం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రోజు రోజుకి పెరిగిపోతున్న కేసుల సత్వర పరిష్కారానికి మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కృష్ణాజిల్లా ఇన్చార్జి జిల్లా జడ్జి మరియు జిల్లా పోక్సోకోర్టు న్యాయమూర్తి శ్రీ గాజుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కృష్ణా జిల్లా కోర్టు ప్రాంగణం లో న్యాయ సేవా సదనం లో న్యాయమూర్తులు న్యాయవాదులు మీడియేటర్స్ కక్షిధారులతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కారానికి న్యాయవాదులు పూర్తి సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు. మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఉభయ పార్టీలకు సమయము, డబ్బు ఆదాఅవుతుందని, కోర్టులు పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా మీడియేషన్ సెంటర్ యొక్క ప్రాముఖ్యత జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పెరిగిందని అన్నారు. జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి శ్రీ కే.రామకృష్ణయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు హైకోర్టు దేశ స్థాయిలో మీడియేషన్ ద్వారా అత్యధిక కేసులు పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.కృష్ణా జిల్లా వ్యాప్తంగా విజయవాడ తో సహా 98 మంది మీడియేటర్లు ప్రత్యేక శిక్షణ పొంది ఉన్నారని వారి ద్వారా గతంలో 2000 కేసులు పరిష్కారం చేసినట్లు తెలియజేశారు. కమర్షియల్ యాక్ట్ చట్ట ప్రకారం దాఖలు చేసే కేసులన్నీ కూడా ముందస్తుగా ప్రీ మీడియేషన్ కేసులుగా దాఖలు చేసుకోవాలని అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని అన్నారు. మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ సి హెచ్. యుగంధర్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ లంకిశెట్టి బాలాజీ, సీనియర్ న్యాయవాదులు శ్రీయుతులు గరిమేళ్ళ ప్రభాకర్ రావు, గంజి నాగేంద్రరావు మీడియేషన్ పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి శ్రీమతి ఎస్.సుజాత, బార్ అసోసియేషన్ కార్యదర్శి శయన సుధాకర్ మరియు గౌరవ న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు

# సిద్ధాంతాలకు కట్టుబడే మంచి వ్యక్తి శ్రీకాంత్ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఘనంగా జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పుట్టినరోజు కార్యక్రమాలు.. శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే రాము, కూటమి నేతలు.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు..





**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పుట్టినరోజు కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి నాయకులు పాల్గొని శ్రీకాంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన శ్రీకాంత్ కు వివిధ రూపాల్లో నాయకులు సత్కరించారు. అభిమానులు ఏర్పాటు చేసిన మొక్కలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట మరియు బేతవోలులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము పేదలకు, ఆహారాన్ని అందజేశారు. శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పట్టణంలో పలుచోట్ల వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. శ్రీకాంత్ ను నేను గత కొన్నేళ్లుగా చూస్తున్నాననీ, జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి, పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం గుడివాడలో అహర్నిశలు కష్టపడుతున్నారనీ కొనియాడారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎంత కలిసిమెలిసి ఉంటున్నారో అంతకంటే ఎక్కువ శ్రీకాంత్ నేను కలిసి మెలిసి గుడివాడ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. భగవంతుని ఆశీస్సులతో శ్రీకాంత్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీకాంత్ పుట్టినరోజు కార్యక్రమాల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రాగడ్డ రవికుమార్, గుడివాడ, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, కూటమి నాయకులు సాయన రాజేష్, చేకూరు జగన్మోహన్రావు, కొదమల గంగాధర్, వసంతవాడ దుర్గారావు, వేమూరి త్రినాథ్, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నిరంజన్, పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన పార్టీల నాయకులు, శ్రీకాంత్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టరు





**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ కోర్టు కాంప్లెక్సు లో జిల్లా 3వ అదనపు సెషన్స్ జడ్జి జి.ఆనందిని ని, జిల్లా 6వ అదనపు సెషన్స్ జడ్జి పి.గోవర్ధన్ ని జిల్లా కలెక్టరు ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# పాదచారులకు చల్లని మజ్జిగ పంపిణీ






**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శనివారం పట్టణంలోని పలు ప్రాంతాలలో పలు సంస్థల ఆధ్వర్యంలో పాదచారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతూ ఉండటంతో మధ్యాహ్నం సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దారిన పోయే వారికి ఉపశమనం కలిగించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాదాయ శాఖ సంస్థ శ్రీ అహింసా సాంప్రదాయ సేవా హాస్పిటల్ సంస్థ తరపున సంస్థ ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఉయ్యూరు సుధాకార్ ఆధ్వర్యంలో పాటి మీద గల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ చైర్మన్ లింగం ప్రసాద్ లు పాల్గొని ఈ చలివేంద్రం ను ప్రారంభించి, మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ.వో.లు కె.వి. గోపాలరావు, పి.వి. మురళీ తదితరులు, అలాగే ఆయా దేవస్థానాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో.. :** స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీనివాస మహాల్ సెంటర్ నందు తారకరామా వాకర్స్ క్లబ్ వారీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ జిల్లా 204 గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధిగా హాజరై, పాదచారులకు మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు & సభ్యులు మెరుగుమాల బ్రహ్మయ్య, డి. సీతారామస్వామి, కోన రామారావు, తమ్మినేని రామమోహనరావు, మరడాని వెంకటేశ్వరరావు, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, చింతలూరి సత్యనారాయణ, చిన్నం గంగాధరరావు, జయలక్ష్మిర, కొమరవోలు రామకృష్ణ, గాదంశెట్టి బసవేశ్వరరావు తదితర సభ్యులు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమానికి సహకరించిన పాలూరి సూరిబాబు, పాలకొల్లు కేశవరావు లను క్లబ్ అధ్యక్షుడు రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

# 20న కర్ణాటక సంగీత గాన కచేరి

**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** త్యాగబ్రహ్మ వైభవ ప్రకాశ సభ, శ్రీ శామ్యకృష్ణ గాన సభ సంయుక్త ఆధ్వర్యాన ఈనెల 20వ తేది సాయంత్రం 6గం॥లకు ఉపద్రష్ట వెంకటశాస్త్రి బ్రాహ్మణ సత్రం నందు శాస్త్రీయ సంగీత త్రిమూర్తుల్లో ఒకరైన శ్రీ శ్యామశాస్త్రి 264వ జయంతి సందర్భంగా కర్ణాటక సంగీత గాత్ర కచేరి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేయాలనీ వారు కోరారు.

# 21న శంకర జయంతి 15వ వార్షికోత్సవం

**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** శంకర జయంతి 15వ వార్షికోత్సవం సందర్భంగా 21వ తేది మంగళవారం సాయంత్రం 5 గం॥లకు వార్షికోత్సవ వేడుకలు బాలాజీ అపార్ట్మెంట్ లోని జొన్నవిత్తుల జయరాం ఇంటి వద్ద నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదిశంకరచార్య స్వామివారి గానామృతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సా॥ 5గం॥లకు విఘ్నేశ్వరపూజ, 5.45 ని॥ల నుండి 6.30 ని॥ల వరకు ఆదిశంకరాచార్య అష్టోత్తర శతనామావళి, రాత్రి 7గం॥లకు రాజమండ్రి వాస్తవ్యులు ప్రఖ్యాత హరికథాభాగవతారి హరికథాసుధారత్న నేమాని నాగలక్ష్మిచే అదిశంకరాచార్య జీవిత చరిత్ర హరికథాగా నామృతం నిర్వహించబడునని ఆదిశంకరాచార్య భక్త బృందం తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు

## 11 ద్విచక్రాలు 3200 స్వాధీనం



**రౌతులపూడి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలంలో ఉన్న ఆయా గ్రామాలలో జూదాలకు బ్రేక్ పడింది కాకినాడ జిల్లా ఎస్పీ జి .బిందు మాధవ్ ఎక్కడ ఎటువంటి క్రికెట్ బెట్టింగ్లు,కోడిపందాలు, బొమ్మ బొరుసు, గుండాటలు,ఎత్తులాట, కోతా బంతి లాంటి జూద క్రీడలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అని పెద్దాపురం ఇంచార్జి డిఎస్పీ కెవి. సత్యనారాయణ, ప్రత్తిపాడు సర్కిల్ సిఐ సూర్య అప్పారావు రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది రౌతులపూడి, గుమ్మరేగుల మధ్యలో వైఆర్ సి కాలువ పక్కన ఖాళీ ప్రదేశంలో పేకాట మీద దాడి చేసి 7 గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద రూ.3200లు, ఆ ప్రదేశం 11 ద్విచక్ర వాహనాలును,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎవరైనా రౌతులపూడి పోలీసు స్టేషన్ పరిధిలో జూద క్రీడలకు పాల్పడితే 9440796552 లేదా 9440796530 కు గానీ సమాచారం ఇవ్వాలని కోరుచున్నాము.

# వృద్ధులకు అన్నదానం



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పుట్టినరోజు సందర్భంగా శనివారం గుడివాడ ఏలూరు రోడ్ లోని కర్ల వృద్ధాశ్రమంలో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నూజివీడు వాస్తవ్యులు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి తలపంటి వెంకట రాజశేఖర్ యాదవ్ సహకారంతో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, పుట్టి వెంకటేశ్వరావు, కర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ తల్లులకు,గర్భిణీలకు

## -ఐసిడిఎస్ వెంకటలక్ష్మి సూచనలు



**రౌతులపూడి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** పోషన్ పక్వాడలో భాగంగా శనివారం ఏ మల్లవరం, బలరాంపురం గ్రామంలోనూ అంగన్వాడీ కేంద్రంలో తల్లులందరినీ సమావేశపరిచి రెండు సంవత్సరాల లోపు పిల్లలుకు తీసుకోవలసిన ఆహారము జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ వెంకటలక్ష్మి సమక్షంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మొబైల్ ఫోన్లకు వీడియోలకు ఆడియోలకు పిల్లలకు దూరంగా ఉంచాలని బయట ఆటలు ఆడించాలని, బయట ఆహార పదార్థాలు ఏమి పిల్లలకు పెట్టకుండా ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలు మాత్రమే ఇవ్వాలని చెప్పడం జరిగింది.అక్షర తృతీయ సందర్భంగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ,18 సంవత్సరాలు లోపు పిల్లలకు వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాల వలన తల్లిలకు రక్తహీనత ఏర్పడుతుందని పుట్టబోయే పిల్లలు బలహీనంగా పుడతారని కుటుంబ ఒత్తిడి చిన్న వయసులోనే స్త్రీలకు అధిక భారంతో వారి వారి సుఖసంతోషాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. వాటి యొక్క నష్టాలు వివరించడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సందర్భంగా పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని,నీటిని వృధా చేయకూడదని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సత్యవేణి,రామలక్ష్మి , పార్వతి, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజమండ్రి-విశాఖ మధ్య 3, 4వ రైల్వే లైన్ల నిర్మాణం.. కేంద్రం ఆమోదం

**అమరావతి, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్లో కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. రాజమండ్రి (నిడదవోలు) – విశాఖపట్నం (దువ్వాడ) మధ్య 198 కిలోమీటర్ల మేర మూడో రైల్వే లైను, నాలుగో రైల్వే లైను నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.9,889 కోట్లుగా ఉంది. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హౌరా-చెన్నై హై డెన్సిటీ నెట్వర్క్లో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ రైల్వే మార్గం తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల గుండా వెళుతుంది.

# అవగాహనతో ప్రమాదాల నివారణ సాధ్యం





**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక వారోత్సవాలు 5వ రోజున సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి (ఏడిఎఫ్ఓ) ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిశ్రమలకు, పెట్రోల్ బంక్ లు మరియు గ్యాస్ గోడౌన్ల యందు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించుటలో భాగముగా రామన్నపూడి గ్రామము నందు గల ఎస్కెఎస్ బయొ, ఇండియన్ ఆయిల్ బంక్, క్వాలిటీ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు గుడ్లవల్లేరు మండలము అరుణ భారత్ గ్యాస్, ఇండియన్ ఆయిల్ బంక్, గుడివాడ పట్టణము నందు గల ఆయిల్ బంక్స్, గ్యాస్ గోడౌన్ల లలో పని చేయుచున్న సిబ్బందికి, గుడివాడ అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఎటునుండి తప్పించుకోవాలి డెమో ద్వారా మరియు అగ్నిమాపక పరికరముల వాటి వియోగము పై అవగాహన కల్పించి తగు సూచనలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమము యందు కంపెనీ యజమాన్యం మరియు కార్మికులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మం॥ మెయిన్ సెంటర్ నందు ప్రజలకు అగ్నిప్రమాదాలు సంభవించినపుడు మంటలును ఎలా ఆర్పుట జరుగుతుందో ప్రయోగపూర్వకముగా తెలియజేసి ఫైర్ఎక్స్టింగ్ విషర్స్ యొక్క వినియోగము చూపించడము జరిగినది మరియు ప్రజలకు అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించి కరపత్రములు మరియు పోస్టర్స్ ను అతికించడము జరిగినది. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర లో భాగముగా కేంద్రమునందు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను చేసి కేంద్ర ఆవరణలో మొక్కలు నాటడము జరిగినది.

# నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు ముద్దాయిల అరెస్టు

- 25 లక్షల 30 వేల విలువైన బంగారం, 629 గ్రాముల వెండి, రూ.1,95 వేల నగదు,
- 5 లక్షల విలువైన ఆరు మోటర్ సైకిళ్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి





**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఇంటి నేరాలకు పాల్పడుతున్న ఒక ముద్దాయి అలాగే మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు ముద్దాయిలను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముద్దాయిల నుంచి 25 లక్షల 30 వేలకు పైగా విలువైన 117 గ్రాముల బంగారం, 629 గ్రాముల వెండి అభరణాలు, 1లక్ష 95 వేల నగదు ఐదులక్షలు ఆరు విలువైన ఆరు మోటార్ సైకిల్లను స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ తెలిపారు. అలాగే కాకినాడ జిల్లాలో కాకినాడ వన్ టౌన్,టూ టౌన్, కోరంగి, సామర్లకోట పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో జరిగిన పది కేసులను ఛేదించి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి కేసులు వివరాలు వెల్లడించారు. కాకినాడ ఏటిమొగకు చెందిన రేకాడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కాకినాడ పోర్టు పోలీసు స్టేషన్లో కేసు ఉన్నదని శనివారం కోరంగి వంతెన వద్ద ఉండగా ఎస్సై పి. సత్యనారాయణ అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అలాగే మోటార్ సైకిల్ దొంగ జనాలు పాల్పడుతున్న కాకినాడ జయ రామారావు పేటకు చెందిన వనమాడి జానకిరామ్, మాడుగుల మండలం సత్యవరం గ్రామానికి చెందిన రేఖ సతీష్ అనే ముద్దాయిలను సామర్లకోట కాకినాడ రోడ్డులో శనివారం ఉదయం సామర్లకోట సీఐ ఎ.కృష్ణ భగవాన్ అరెస్టు చేశారని వీరి నుంచి ఐదు లక్షల విలువైన ఆరు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ముద్దాయిలు తాళం వేసి నీళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి ఇంటిలో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతుంటారు అని చెప్పారు కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు. ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తాళాలు బయటకు కనపడేలా వేసి ఉంచవద్దని ఆ తాళాలను అక్కడే దాచవద్దని చెప్పారు. అలాగే ఊరికి వెళుతున్న వారు దగ్గర్లో ఉన్న పోలీసు స్టేషన్లకు తెలియజేస్తే వారు ఎల్ హెచ్ఎంఎస్ అనే పరికరాన్ని అమర్చి దొంగతనాలు జరగకుండా కాపాడుతారన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకరులలో దాచుకోవాలని, అవకాశం ఉన్నంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బీ డిఎస్పీ కే వి. సత్యనారాయణ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి.కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.కేసులు సాధనలోను ముద్దాయిలని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

# రీ సర్వే తప్పులు.....సరిచేయక తిప్పలు

## రెవిన్యూ శాఖ అధికారుల 'మయాజాలం'

- ఆత్కూరులో 'రీ సర్వే 2.0' చేపట్టకుండానే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు రెడీ
- 'రీ సర్వే 2.0' ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రామ సభ ఎలా పెడతారు..?
- గ్రామంలోని 600 ఖాతాలలో 400 కి పైగా ఖాతాలు తప్పులు తడకగా ఉన్నాయి
- దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు...?
- రహస్యంగా గ్రామ సభ పెట్టాల్సిన అవసరం ఏమిటి...?
- ఎప్పుడో చనిపోయిన వారి పేరుతో కొత్త పాస్ పుస్తకాలు ఇస్తారా..?
- గత ప్రభుత్వం చేపట్టిన సర్వే 1.0 ను బేస్ చేసుకొని కొత్త పాస్ పుస్తకాలు ఎలా ఇస్తారు..?
- 'రీ సర్వే 2.0' చేపట్టకపోతే ఆత్మ హత్యలకు కూడా వెనకాడబోమని హెచ్చరించిన రైతులు
- లేదా భూమి మీద హక్కు దారులు ఎవరైతే ఉన్నారో దాని ప్రకారం పాస్ పుస్తకాలు ఇవ్వండి






రెవెన్యూ శాఖ చేస్తున్న తప్పిదాలు రైతుల పాలిట శాపాలుగా మారుతున్నాయి.గత ప్రభుత్వం చేపట్టిన జగనన్న భూ సర్వే (రీ-సర్వే 1.0) తప్పుల తడకగా మారడంతో, కూటమి ప్రభుత్వం దానిని సవరించి 'రీ-సర్వే 2.0' ను అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టింది.అయినప్పటికీ గత సర్వేలో జరిగిన తప్పులే పునరావృతం కావడంతో రైతులకు కొత్తచిక్కులు తెచ్చిపెడుతోంది.రీ-సర్వే 2.0 తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో చనిపోయిన వారి పేర్లు, వారి ఫోటోలు ,భూ విస్తీర్ణంలో తేడాలు రావడం,భూమి లేనివారికి భూమి ఉన్నట్టు, భూమి ఉంటే అసలు భూమి లేదని,కొన్నేళ్ల క్రితమే భూమి అమ్ముకున్న వారి పేరుతో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయటం, అలాగే 10 సంవత్సరాల క్రితం చనిపోయిన వారి పేరు మీద కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు తయారు చేయడం ఇలా అనేక తప్పులు ఉన్నాయంటూ రైతులు గగ్గోలు పెడుతున్నారు.కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినా రెవెన్యూ, సర్వే శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొన్ని గ్రామాలలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇవే సమస్యలతో ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ రైతులు సతమతమవుతున్నారు.ఈ గ్రామంలో రీ-సర్వే 2.0 చేపట్టకుండానే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు రెవిన్యూ శాఖ అధికారులు సిద్ధమవ్వడం పట్ల రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలలోకెలితే......

జి.కొండూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) : రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కాగా పారదర్శకంగా 'రీ సర్వే 2.ా' ప్రక్రియను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశా లు జారీ చేసినప్పటికీ కొన్నిచోట్ల రెవిన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి రైతులకు కొత్త చిక్కు లు తెచ్చిపెడుతోంది.పాస్ పుస్తకాలలో భూ హక్కు దారుల వివరాలు తప్పులు తడకగా ఉండటంపై రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ, మండల రెవిన్యూ శాఖ అధికారులు చేసిన తప్పిదాల కారణంగా ఇప్పటికే నెలలు, సంవత్సరాల తరబడి కాళ్లు అడిగేలా భూ సమస్యలపై రెవెన్యూ కార్యాల యాల చుట్టూ తిరుగుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో 'రీ సర్వే 2.ా' ప్రక్రియ పూర్తికాకుండా రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షీమా,గ్రామ రెవెన్యూ అధికారి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ఈ కె వై సి ప్రక్రియ ప్రారంభించారు.అయితే ఈ విషయం గ్రామంలో కొంతమంది రైతులకు తెలిసి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి గ్రామ సభ ను అడ్డుకున్నా రు.గ్రామంలోని 600 ఖాతాలలో 400 కి పైగా ఖాతాలు తప్పులు తడకగా ఉన్నాయనీ,దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని,రహస్యంగా గ్రామ సభ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని,గత ప్రభుత్వం చేపట్టిన సర్వే 1.0 ను బేస్ చేసుకొని కొత్త పాస్ పుస్తకాలు ఎలా ఇస్తారని,ఎప్పుడో చనిపోయిన వారి పేర్లతో కొత్త పాస్ పుస్తకాలు ఎలా ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో వంద మందికి పైగా చనిపోయిన వారి పేర్లతో పాస్ పుస్తకాలు జారీ చేశారని, వారిని ఎక్కడి నుంచి తీసుకొస్తారని అన్నారు. గ్రామంలో గొల్లపూడి పుల్లయ్య అనే వ్యక్తికి అసలు భూమి లేదని, ఆ వ్యక్తికి 12.17 ఎకరాలు భూమి ఉన్నట్లుగా పాస్ పుస్తకాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.అలాగే కాటంనేని లక్ష్మీపతిరావు కి తనకున్న మొత్తం పొలంలో ఎకరానికి పైగా భూమి తక్కువ చూపిస్తూ కొత్త పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తామని చెప్పటం ఎంతవరకు సబబు అన్నారు.ఒకరైతు పొలాన్ని పక్క రైతు ఖాతాలో కలిపారని, అలాగే కొంతమంది రైతుల భూమికి సంబంధించి పది సెంట్లు కు పైగా వ్యత్యాసం చూపించటం,భూమి కొనుక్కున్న వారికి కాకుండా ఎప్పుడో భూమి అమ్ముకొని రిజిస్ట్రేషన్ చేసి వెళ్లిపోయిన వారికే మళ్ళీ కొత్త పాస్ పుస్తకాలు ఇచ్చారని ఇలా అనేక తప్పులు ఉన్నాయని రైతులు అధికారుల ముందు గగ్గోలు పెట్టారు.తమ భూములకు భద్రత ఎక్కడుందని రైతులు ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆత్కూరు గ్రామంలో మాకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి గ్రామంలో'రీ సర్వే 2.ా' ప్రక్రియను చేపట్టాలని లేదా భూమి మీద హక్కు దారులు ఎవరైతే ఉన్నారో దాని ప్రకారం కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆత్మ హత్యలకు కూడా వెనకాడబోమని రైతులు హెచ్చరించారు.

### ఎమ్మెల్యే చెప్పినా.....?

**-ఈమని మురళీకృష్ణ, రైతు-ఆత్కూరు.**



ఆత్కూరు గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు తీసుకువెళ్లారని, అయినా సమస్య పరిష్కరించకుండా గ్రామ సభ పెట్టి పదిమంది కైనా పాస్ పుస్తకాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు సిద్ధమవటం సరికాదని ఆత్కూరు గ్రామ రైతు ఈమని మురళీకృష్ణ అన్నారు.గ్రామంలో 2023 లో గత ప్రభుత్వం హయాంలో రెవిన్యూ అధికారులు రీ సర్వే చేశారు.ఆ రీ సర్వే కి రైతులు ఎవరూ వెళ్ళలేదు. ఈ మూడేళ్లలో రైతులు తమ భూములు అమ్ముకున్నవారు అమ్ముకున్నారు, కొనుక్కున్న వాళ్లు కొనుక్కున్నారు.నేనుకూడా పొలం కొనుకున్నాను. 30 ఏళ్ల లింక్ డాక్యుమెంట్స్ ఉన్నాయి.పాస్ పుస్తకాలు ఇచ్చారు.ఇప్పుడు మా భూములు మా పేర్లుతో లేవు. అదేమని అడిగితే అవి చెల్లవు మళ్లీ మార్చుకోమని చెబుతున్నారు.ఊళ్ళో 600 ఖాతాలు ఉంటే 100 ఖాతాలు చనిపోయిన వారు ఉన్నారు. 400 ఖాతాలు తప్పులు ఉన్నాయి.మరో 100 ఖాతాలు అడంగుల్ కరక్షన్స్ ఉన్నాయి.భూమి మీదకు వచ్చి చూడండి. నాలాగే గ్రామంలో నూటికి 95 మంది రైతులు నష్టపోయి ఉన్నారు. ఊళ్ళో చాటింపు వేయకుండా దొంగతనంగా వచ్చి పాస్ పుస్తకాలు ఇవ్వడానికి వేలిముద్రలు వేయించుకోవడానికి వచ్చిన అధికారులకు ఎక్కువమంది చనిపోయినవాళ్లే ఉన్నారని మురళీకృష్ణ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు రీ సర్వే పెట్టాలి,లేదా భూమ్మీద ఎవరైతే హక్కుదారులు ఉన్నారో దాని ప్రకారం పాస్ పుస్తకాలు ఇవ్వాలి, గ్రామంలో రైతులందరం సహకరిస్తాం,దానికి అయ్యే ఖర్చులు భరిస్తామన్నారు.

### నా భార్య పేరుతో ఉన్న పొలం ఇప్పుడు లేదంటున్నారు

**-కృష్ణ చైతన్య, రైతు-ఆత్కూరు.**



నా పేరు కృష్ణ చైతన్య,మా ఆవిడ పేరు స్వర్ణకుమారి.మా ఆవిడ పేరుతో ఎకరం పొలం ఉంది. 2023లో రిజిస్ట్రేషన్ అయింది. పాస్ పుస్తకాలు కూడా ఇచ్చారు.ఇప్పుడు నా భార్య పేరతో పొలం లేదంటున్నారు.అదేమని అడిగితే సర్వే చేయాలంటున్నారు.ఎవరు సర్వే చేశారు, ఎప్పుడు చేశారో కూడా మాకు తెలియదు. మా పొలానికి వేరే వారి పేరుతో పాస్ పుస్తకం ఇస్తామంటున్నారు మాకు ఏం చేయాలో తెలియడం లేదు. గ్రామసభ ఉందని కూడా మాకు తెలియదు. ఆ ఎకరం పొలం పైన మేము బతుకుతున్నాం.మా పొలం మాకు కావాలి. మా ఆవిడ పేరుతోనే పాస్ పుస్తకం రావాలి. ఇంకా కొంతమంది రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

### పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాం

**-ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్ కుమార్**

ఈ విషయంపై జి.కొండూరు ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్ కుమార్ ను వివరణ కోరగా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని, కొత్తగా టీం ఏర్పాటు చేసి ఏ రైతుకు చెందిన భూమి హెచ్చుతగ్గులు ఉన్నాయో వాటిని సర్వే చేయిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అన్నీ కరెక్ట్ గా ఉన్నవారికి పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.అయితే భూహక్కుదారులకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాల్లో దొర్లిన తప్పుల గురించి స్పష్టత ఇవ్వలేదు.

# విద్యార్థుల హాజరుశాతం పెరగటానికి'బడి పిలుస్తుంది' దోహదపడుతుంది -ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

- విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోంది-ఐడిసి డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని
- మన ప్రభుత్వ బడి ప్రత్యేకతలపై అవగాహన ర్యాలీ



జి.కొండూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) : సర్కార్ బడుల్లో విద్యార్థుల హాజరుశాతం పెరగటానికి'బడి పిలుస్తుంది' దోహదపడుతుందని స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ పేర్కొన్నారు. బడి పిలుస్తుంది, ఎన్రోల్మెంట్ డ్రైవ్ డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండల విద్యాశాఖ అధికారి-2 యం.వీరాస్వామి ఆధ్వర్యంలో శనివారం మన ప్రభుత్వ బడి ప్రత్యేకతలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చక్కటి వాతావరణంలో విద్యాబోధన,డిజిటల్ బోధన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎంపీడీవో బి.వి రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా రూ.15వేలు,ఇరవై ఒక్క వస్తువుల తో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్టు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం, విద్యార్థినిలకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. 5వ తరగతి పాస్ అయిన 17 మంది విద్యార్థుల ను ఆరవ తరగతికి అడ్మిషన్ చేశామని, అంగన్వాడీ లలో యూ కె జి పూర్తి చేసిన పదిమంది చిన్నారులను ఒకటో తరగతికి ఎన్రోల్ చేసినట్లు ఎం ఈ వొ వీరస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీలత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కు ఘన నివాళి...



కృత్తివెన్ను ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) : జర్మనీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్ స్టీన్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు ప్రధాన ఉపాధ్యాయుడు టీవీవీ ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఐన్ స్టీన్ ఆధునిక భౌతిక శాస్త్రానికి మూలమైన జనరల్ థియరీ ఆఫ్ రిలేటివిటీ సాధారణ సాపేక్ష సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని, భౌతిక శాస్త్రంలో క్వాంటం థియరీ పరిణామ క్రమానికి ముఖ్యమైన ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్ లాను కనిపెట్టినందుకు ఈయనకు 1921 లో నోబుల్ బహుమతిని అందుకున్నారని సూర్య ప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏసు పాదం మురళీకృష్ణ ప్రభ త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

# సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం



గన్నవరం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) : నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లలో సచివాలయాల పనితీరు, సిబ్బంది గైర్హాజరు, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యంపై ప్రజల నుండి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం రామవరప్పాడు-1, 2, 3, ప్రసాదంపాడు-2 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ తనిఖీలలో సచివాలయ వ్యవస్థలోని లోపాలను ఆయన గుర్తించారు. తనిఖీ సమయంలో పలువురు సిబ్బంది విధులకు గైర్హాజరు కావడాన్ని ఎమ్మెల్యే గమనించారు. సెలవులో ఉన్నవారు మాన్యువల్ రిజిస్టర్ నమోదు చేసినప్పటికీ, ఆన్లైన్ సిస్టమ్ లో ఎందుకు నమోదు చేయలేదని అధికారులను నిలదీశారు. ముఖ్యంగా విజిటర్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని సచివాలయాల్లో విజిటర్స్ రిజిస్టర్ అసలు లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. కేవలం 2,300 ఓట్లు ఉన్న గూడవల్లి వంటి చిన్న గ్రామాల్లో 10 మంది సచివాలయ సిబ్బంది ఉండగా, దాదాపు 23,000 ఓట్లు, 50,000 జనాభా ఉన్న రామవరప్పాడు వంటి పెద్ద గ్రామాలకు కేవలం 25--30 మంది సిబ్బంది మాత్రమే ఉండటాన్ని ఎమ్మెల్యే తప్పుబట్టారు. జనాభా ప్రాతిపదికన సిబ్బందిని హేతుబద్ధీకరించేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. 50,000 జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా లేదని, వెలగలేరు వంటి చిన్న పల్లెటూర్లలో పీహెచ్‌సీ ఉండగా, ఇంత పెద్ద జనాభా ఉన్న రామవరప్పాడు ప్రాంతంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇక్కడ వెంటనే పీహెచ్‌సీ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రామవరప్పాడు-2 సచివాలయం నిర్వహిస్తున్న అద్దె భవనం అస్తవ్యస్తంగా ఉందని, పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. నెలకు రూ. 15,000 అద్దె చెల్లిస్తున్నప్పటికీ, ప్రజలు కూర్చోవడానికి కూడా స్థలం లేకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఆగిపోయిన సచివాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే కొత్త భవనాల్లోకి మారుస్తామని చెప్పారు. మార్చి నెలలో రామవరప్పాడు సచివాలయం-2లో కేవలం 38 మందికి, మరో రెండు సచివాలయాల్లో 28, 35 మందికి మాత్రమే సేవలు అందించడంపై ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో జనాభా ఉన్న చోట ఇంత తక్కువ మందికి సేవలు అందడం అంటే సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేరని అర్థమవుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రతి సచివాలయానికి ఒక ఇంజనీర్‌ను కేటాయించడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. గతంలో మండలానికి ఒక ఇంజనీర్ ఉన్నప్పుడే పనులు మెరుగ్గా సాగేవని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ఆస్తిలా ఉండాలి తప్ప, కేవలం సమస్యలకు సాక్షులుగా మిగిలిపోకూడదని అన్నారు. నిబంధనల ప్రకారం రిజిస్టర్లు నిర్వహించని వారికి మెమోలు జారీ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వచ్చే వారం విజయవాడ రూరల్ మండలంలోని 9 గ్రామాల్లోని మొత్తం 21 సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. విజిటర్స్ రిజిస్టర్, సర్వీస్ రిజిస్టర్లను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచిస్తూ, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# చెరువుల అభివృద్ధి ద్వారా ప్రజలకు శుద్ధ జలాలు అందిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు మున్సిపల్ అధికారులు ప్రత్యేక అధికారులు అంకితభావంతో పనిచేసి ప్రజలకు త్రాగు సాగునీరు శుద్ధ జలాలు అందజేయాలన్నారు. చెరువుల పూడికలు మరియు శానిటేషన్ విషయంలో అలసత్వం వహిస్తే మున్సిపల్ కూటమి ప్రభుత్వం ప్రజల ఒక సామాన్య స్థితిగతులను కూడా పరిగణలో తీసుకొని చెరువు నీరు కూడా ప్రజలకు పరిశుభ్రమైన నీరే అందించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రజలందరూ అర్థం చేసుకొని మన ప్రకృతిని మన నీటి సంపదను చెరువులను కాపాడుకోవడానికి తమ వంతు సహాయం కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలను నాయకులను అందరిని భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రివర్యులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫీరయ్య సబ్ కలెక్టర్ బి వినూత్న,మరియు మాజీ ప్రజా ప్రతినిధులు పి సత్యనారాయణ సిహెచ్ దుర్గాప్రసాద్ కూటమి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్‌కు ప్రతిష్టాత్మక ఐఎస్ఓ సర్టిఫికేషన్ గుర్తింపు



మచిలీపట్నం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ( కేడీసీసీ) సేవల నాణ్యతలో విశేష ప్రగతి సాధిస్తూ మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందుకుంది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ఐఎస్ఓ ) నుంచి ISO 9001:2015 సర్టిఫికేషన్ పొందడం ద్వారా బ్యాంక్ తన నాణ్యతా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టుకుంది. ఈ సర్టిఫికేషన్‌ను శనివారం కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఎస్ఓ సర్టిఫికేషన్ అనేది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాకుండా, బ్యాంక్‌లో అమలు చేస్తున్న వ్యవస్థలు, పారదర్శకత, సేవల ప్రమాణాలు, వినియోగదారుల సంతృప్తికి ప్రపంచ స్థాయి ముద్ర అని పేర్కొన్నారు. " ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ సాధించడం మా బ్యాంక్‌కు గర్వకారణం. ఇది మా సేవల నాణ్యతకు అంతర్జాతీయ గుర్తింపు. రైతులు, ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించాలనే మా నిబద్ధతకు ఇది ప్రతిఫలం," అని నెట్టెం రఘురాం తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో సహకార రంగాన్ని ఆధునీకరించడంలో కే డి సి సి బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తున్నదని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని పిఎసిఎస్ లను డిజిటల్ వ్యవస్థలతో అనుసంధానం చేసి, యూపీఐ, ఫోన్ పే వంటి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వన్ టైమ్ సెటిల్‌మెంట్ ( ఓ టి ఎస్) ద్వారా వడ్డీ మాఫీ వంటి పథకాలను అమలు చేసి వేలాది మంది రైతులకు ఉపశమనం కల్పించామని వివరించారు. ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించడం ద్వారా కే డి సి సి బ్యాంక్ రాష్ట్రంలోనే కాకుండా దేశ స్థాయిలోనూ సహకార బ్యాంకింగ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని సహకార బ్యాంకుల్లో మొట్టమొదటిగా ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ పొందడం ఒక విశేష ఘట్టమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమాణాలతో సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్యామనోహర్ , ఐఎస్ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 21 న వాహనాల బహిరంగ వేలం - డీటీసీ యం పురేంద్ర





విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) : రికార్డులు లేకుండా తిరుగుతూ పట్టుబడ్డ వాహనాలను ఈ నెల 21న బహిరంగ వేలం వెయ్యనున్నట్లు డీటీసీ యం పురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయం నుండి శనివారంనాడు ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీటీసీ యం పురేంద్ర మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వాహన తనిఖీల్లో రికార్డులు లేకుండా పట్టుబడ్డ వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందని, సీజ్ చేసిన వాహనాలకు నోటీసులు ఇచ్చిన కూడా యజమానులు ఎవ్వరు రాకపోవడంతో ఈనెల 21న సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం వెయ్యనున్నట్లు డీటీసీ యం పురేంద్ర తెలిపారు. ఈ నెల 21న ఉదయం 10 గం,, ల నుండి విద్యాదరపురం ఆర్టీసీ డిపో నందు వేలం నిర్వహించబడునని ఆయన తెలిపారు. మోటార్ సైకిల్ --1,, కార్లు 1, మ్యాక్సీ క్యాబ్ 1, గుడ్స్ వాహనాలు 5, ఆటో రిక్షాలు 9, వేలంలో ఉన్నాయని, మొత్తం 17 వాహనాలన్నారు. వాహనాల వేలంనకు ముందు ధరావత్తు సొమ్ముగా ఐదు వేల రూపాయిలు నగదును చెల్లించి గుర్తింపు కార్డుల ఫోటో స్టాట్ కాపీని ఇవ్వాలన్నారు. వేలంలో వాహనాలను పాడుకున్న రోజే మొత్తం సొమ్మును చెల్లించాలన్నారు. అదేరోజు చెల్లించని యెడల ధరావత్తు సొమ్ముగా చెల్లించిన ఐదు వేల రూపాయలను తిరిగి ఇవ్వబడదని, అదే వాహనాన్ని మరల తిరిగి వేలం నిర్వహించడం జరుగుతుందని డీటీసీ తెలిపారు. వేలంలో పాడుకున్న వాహనాలకు జిఎస్టి పన్నును చెల్లించి వాటి రశీదును డీటీసీ కార్యాలయంలో అందజేయాలన్నారు. బహిరంగ వేలంలో ఉన్న వాహనాలకు యజమానులు గాని సంబందిత ఫైనాన్షియల్స్ గాని ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయలను వాహనాల వేలంనకు ముందు రోజులోపు డీటీసీ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించి చెల్లించవచ్చున్నారు. వాహనాల బహిరంగ వేలంను కూడా నిలుపుదల చేసే అధికారం అక్కడ వేలం నిర్వహించే అధికారులకు ఉందని డీటీసీ యం పురేంద్ర తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetarampuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## కవులూరు లో చేపల చెరువుల తనిఖీ

**మత్స్య ,పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీ లు**

**కోడి వ్యర్థాలు తరలిస్తూ పట్టుబడిన వ్యాను**



కోడి వ్యర్థాలను రవాణా చేస్తున్న వ్యాన్ ను స్వాధీనపరచుకున్న ఫిషరీస్ అధికారులు

**జి.కొండూరు: ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో మత్స్యశాఖ డిడి సి హెచ్. సౌభాగ్య చక్రాణి ఆధ్వర్యంలో ఆ శాఖ ఎఫ్ డి వొ తేజస్వి , పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చేపల చెరువులలో తనిఖీలు చేపట్టారు.తనిఖీల సమయంలో రెండు వాహనాలు చికెన్ వ్యర్థాలను చెరువుల్లో పారబోస్తూ ఉండగా అధికారులు గుర్తించి వెంటనే వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి పిర్యాదు చేశారు.సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారు లు తదుపరి ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా డి డి సౌభాగ్య చక్రాణి చేపల చెరువుల నిర్వాహకులను ,రైతులను హెచ్చరిం చారు. చాపల చెరువుల్లో కోడి వ్యర్థాలను వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**కుదప లో చేపల చెరువులు తనిఖీ:** రెడ్డిగూడెం మండల పరిధిలోని కుదప గ్రామ శివారు చెరువులను మత్స్యశాఖ డిడి సి హెచ్. సౌభాగ్య చక్రాణి ఆధ్వర్యంలో ఆ శాఖ ఎఫ్ డి వొ తేజస్వి,పోలీసుల సంయుక్త ఆధ్వర్యం లో శనివారం చేపల చెరువులలో తనిఖీలు చేపట్టారు.చేపల చెరువులలో కోడి వ్యర్థాలు ఉండటం గుర్తించారు.కోడి వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేపల చెరువుల నిర్వాహకులను మత్స్య శాఖ అధికారులు హెచ్చరించారు.

## వివేకానంద నగర్ లో ఘనంగా వివేకానంద హిందూ సమ్మేళనం.






**కూకట్ పల్లి, ఏప్రిల్ 18(వార్తాప్రభ):**వివేకానంద నగర్ డివిజన్ లో వివేకానంద హిందూ సమ్మేళనం వివేకానంద నగర్,ఏ ఎస్ రాజు నగర్,ఈనాడు కాలనీ సప్తగిరి కాలనీ వారి ఆధ్వర్యంలో శనివారం వివేకానంద నగర్ కమ్యూనిటీ హాల్ లో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం అధ్యక్షులు జలంధర్ రావు మాట్లాడుతూ మన సంస్కృతి సనాతన ధర్మాన్ని మన విలువలను నిలబెట్టే మహా సమ్మేళనం మన హిందుత్వ మహిమాణిత్వాన్ని మహోన్నతమైన వైభవాన్ని చాటు చెబుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతయ్య గారి జలంధర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు,టి రమణ,కార్యదర్శి వాసుదేవరావు, కోశాధికారి ప్రవీణ్, పి.కృష్ణారెడ్డి సభ్యులు ఎస్.వెంకట్రావు,బి. మల్లేశ్వరరావు,కే.రామ్మోహన్, సిహెచ్ .కొండలరావు,వి. హనుమంతు,ఎస్.కృష్ణ,ఎం తిరుపతిరావు, ఎం.మనోహర్ గౌడ్, శేషశైలవాస,కిషోర్ కుమార్, నరసింహ,ప్రభాకర్,అభిలాష్, పద్మజ,స్వర్ణ,రాధిక,ఇందిరా,ఉష, కమిటీ సభ్యులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి గోశాలకు వారిగడ్డి 200 కట్టలు విరాళం



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 18( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోశాలలోని గోవులకు పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామ వాస్తవ్యులు పొందూరు శ్రీనివాసరావు పొందూరి నాగేశ్వరరావు అమ్మవారి దేవస్థానం గోశాలకు 200 వరిగడ్డి కట్టలు విరాళంగా శనివారం అధికారులకు అందజేశారు...

## బడి పిలుస్తుంది



**జి.కొండూరు, ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్రోల్మెంట్ డ్రైవ్ డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండల పరిధిలోని వెల్వడం గ్రామంలో విద్యాశాఖ అధికారి-2 ఎల్.బాలు ఆధ్వర్యంలో శనివారం మన ప్రభుత్వ బడి ప్రత్యేకతలపై మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవొ - బండి రాజు,మాజీ సర్పంచ్ ధర్మరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

**ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ ఏప్రిల్ 18 (వార్తప్రభ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం స్థానిక కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో అధికారులు, కూటమి నేతలతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, గ్రామీణాభివృద్ధి సంబంధిత అంశాలు మరియు ఇతర సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి తెలియజేశారు. ప్రజలు తమ వినతి పత్రాలను అందజేయగా, తంగిరాల సౌమ్య వాటిని సానుకూలంగా స్వీకరించి, సమస్యలను త్వరితంగా పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు.వేసవికాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఎక్కడా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. "ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నీటి సరఫరా సజావుగా ఉండేలా చూడాలి. వేసవి ఎండలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇది ముఖ్యమైన బాధ్యత" అని ఆమె అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ప్రజా దర్బార్‌లో పాల్గొన్న కూటమి నేతలు మరియు అధికారులు ఎమ్మెల్యే నిర్దేశాలను అమలు చేయడానికి సిద్ధమని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకులకు చేర్చుకోవడం సాధ్యమవుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థాలు సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా

**- ఏడీసీపీ రామకృష్ణ**

**- ఇబ్రహీంపట్నంలో డ్రగ్స్ పై దండయాత్ర 2.O**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** గంజాయి ఇతర మత్తు పదార్థాలు సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఏడీసీపీ జి.రామకృష్ణ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఏడీసీపీ రామకృష్ణ పర్యవేక్షణలో ఇబ్రహీంపట్నం ముత్తవరపు కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం డ్రగ్స్ పై దండయాత్ర 2.వా కార్యక్రమం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి పరిసర ప్రాంతాల్లో మత్తుపదార్థాలు సేవిస్తున్న వారిపై దృష్టి పెట్టి వారికి పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా 95 మందికి పరీక్షలు చేయగా 25 మందికి పాజిటివ్ వచ్చింది. ఈ సందర్భంగా ఏడీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవిస్తున్న వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పశ్చిమ జోన్ ఏసీపీ దుర్గారావు, ఇబ్రహీంపట్నం సీఐ ఎ.సుబ్రహ్మణ్యం, ఎస్సైలు శ్రీనివాసరావు, బి.రాజు, రవివర్మ, చక్రధర్, సత్యవతి, ప్రభుత్వ మెడికల్ టెస్ట్ ల్యాబ్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## అమర రాజా విద్యాలయం లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు





**తిరుపతి: ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిరుపేద గ్రామీణ విద్యార్థిని విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యాభ్యాసాన్ని అందిస్తున్న తవణంపల్లి మండలం దిగువ మాఘం గ్రామంలోని అమరరాజా విద్యాలయం తన విద్యా ప్రస్థానంలో ఒక విశిష్ట మైలురాయిని చేరుకుంటూ, స్థాపనకు పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి మాట్లాడుతూ, "గల్లా రామచంద్ర నాయుడు అమర రాజా సంస్థలను స్థాపించి జిల్లా లో అనేకరకాల సేవల అందిస్తున్నారు, ఇందులో భాగంగా విద్యాసంస్థలు స్థాపించి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు, కావున విద్యార్థులు కూడా ఈ అవకాశానికి చేసుకొని విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి మూలస్తంభం, కావున విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.అమర రాజా ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను విస్తరించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడటం మా కట్టుబాటు" అని తెలిపారు.అమర రాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నాలజీస్ మాజీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (సీఈఓ) విజయానంద్ మాట్లాడుతూ, "అమరరాజా విద్యాలయం కేవలం విద్య బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించే సమగ్ర విద్యను అందిస్తోందని తెలిపారు.అమర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. గౌరీనేని రమాదేవి మాట్లాడుతూ, "విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అకాడమిక్ విద్యతో పాటు సాంస్కృతిక, నైతిక విలువల పెంపకం అత్యంత అవసరం. అమరరాజా విద్యాలయం ఆ దిశగా ఆదర్శంగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. జయశ్రీ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనాసాగరంలో "బడివైపు ఒక అడుగు"



**నందిగామ ఏప్రిల్ 18 (వార్తా ప్రభ):** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సూచనలతో శనివారం అనాసాగరం ప్రైమరీ స్కూల్ అధ్వర్యం లో 5 సంవత్సరాలు దాటిన పిల్లలు గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో జాయిన్ అవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 20వ వార్డు ఇన్చార్జి దుగ్గిదేవి గోపికృష్ణ వార్డులో ఇంటింటికి "బడివైపు ఒక అడుగు" ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఉచిత విద్య,బోజన సదుపాయాలు , యూనిఫామ్ , బుక్స్ మొదలగు వాటి గురించి అనాసాగరం డీవీఆర్ కాలనీ లో తల్లి తండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు రామిరెడ్డి రమేష్ , గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఆకుల శ్రీనివాస రావు,స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్ , విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేపు గంగానమ్మ ఆలయ నెల జాతర..



**కోడూరు, ఏప్రిల్ 18( వార్తా ప్రభ) :**కోడూరు శ్రీ గంగానమ్మ ఆలయ నెల సంబర జాతర మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు తెలిపారు. ఉదయం పోతురాజు సంబరం, మధ్యాహ్నం చద్ది నైవేద్యాల సమర్పించుట, సాయంత్రం గుడి సంబరం జరుగుతుందన్నారు భక్తులు మొక్కుబడులు చెల్లించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు, ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేస్తున్నట్లు యుగంధర్ తెలిపారు.

## స్వచంద్ర స్వర్ణంధ్ర ప్రోగ్రాం లో ప్రతిజ్ఞ కార్యక్రమం.



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 18( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్ట్ ఐసీడీయస్ సీడీపీఓ బి. సత్యవాణి ఆదేశాల మేరకు శనివారంపెనుగంచిప్రోలు-6..అంగన్వాడీ కేంద్రం నందు స్వచంద్ర స్వర్ణంధ్ర ప్రోగ్రాం లో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించటం జరిగినది మరియు పోషణ పక్వాడ ప్రతిజ్ఞను మరియు పిల్లలలో స్క్రీనింగ్ టైం తగ్గించాలని ఆటపాఠల ద్వారా వారి యొక్క విద్యను ప్రోత్సహించాలని తల్లులకు వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ.శ్రీమతి శ్రీను, ఈఓపెడ్. సుబ్బారావు అసిస్టెంట్ నాగేశ్వరరావు , ఎన్ ఆర్ జీ ఎస్,ఏ పి ఓ,పంచాయతీ సిబ్బంది, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు..

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి.

● త్వరలో వెయ్యిమంది క్రైస్తవ నాయకులతో సమావేశం ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ పార్టీలు దళిత క్రైస్తవుల పట్ల తమ వైఖరి తెలియజేసే వరకూ ఉద్యమిస్తాం.

● "క్రిస్టియన్ జేఏసీ" పిలుపు



**కాకినాడ: ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు జరుగుతున్నాయని ఇలాంటి సందర్భాలలో అనేక చోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని ప్రధానంగా దళిత క్రైస్తవులు పట్ల వివక్ష చూపుతున్నారని రాజకీయ పార్టీలు తమ వైఖరిని తెలిపే వరకు ఉద్యమిస్తామని క్రిస్టియన్ జేఏసీ తెలిపింది. శనివారం కాకినాడ రూరల్ ఏపీఎస్పీ రేస్ ఆఫ్ ఫీస్ వర్షిప్ సెంటర్లో క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.సాధనాల రాజాజీ, బిషప్ మీరా జేసుదాసు మాట్లాడుతూ త్వరలో కాకినాడ కేంద్రంగా వెయ్యి మంది తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ క్రైస్తవ నాయకులు, రాజకీయ పార్టీలలో ఉన్న మైనార్టీ నాయకులు, ఐఏఎస్ ఐపీఎస్ న్యాయవాదులు, క్రిస్టియన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెపిఎఫ్ ఫౌండర్ ఏసుపాదం, ఏపీ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహం, మెక్లారిన్ సుధాకర్, రెవరెండ్ ఎం డి రాజు, డా. క్రిస్టఫర్, రెవరెండ్ పరిమి ఐజాక్, ప్రముఖ న్యాయవాది డేవిడ్ శ్యామ్, మిరాకిల్ ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ డేవిడ్ రాజు, లైట్ హౌస్ లాజర్,జెపిఎఫ్ ప్రెసిడెంట్ జాన్ ప్రసాద్,క్రిస్టియన్ జేఏసీ సెక్రెటరీ కిరణ్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ దివాకర్, మణి కుమార్, సి వై ఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ జాన్ వీక్లీ, సి.కె సింగ్, సునీల్, మచ్చా బుజ్జిబాబు, పెయ్యల నానిబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు వైఫల్యం - ప్రతిపక్షాల ప్రజాద్రోహం

**పార్లమెంటులో వీగిపోయింది కేవలం ఒక బిల్లు కాదు... కోట్లాది మంది మహిళల ఆత్మగౌరవం**

**రాజకీయ స్వార్థం కోసం మూడు దశాబ్దాల మహిళా కలను బలిపెట్టారు ఎమ్మెల్యే**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ ఏప్రిల్ 18 (వార్తా ప్రభ):** దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చాల్సిన మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై స్థానిక శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శనివారం ఒక ప్రకటనలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలని ఎంతో ఆశతో ఢిల్లీ వెళ్లిన తనకు, ప్రతిపక్షాల విచక్షణారహిత వైఖరి వల్ల తీవ్ర నిరాశ ఎదురైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న(శుక్రవారం) దేశ చరిత్రలో ఒక 'బ్లాక్ డే'"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్నటి రోజును 'బ్లాక్ డే' (చీకటి రోజు) గా అభివర్ణించారని ఆమె పేర్కొన్నారు ."మహిళలకు దక్కాల్సిన 33 శాతం రాజ్యాంగబద్ధమైన హక్కును ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకున్నాయి. ఇది కోట్లాది మంది మహిళలకు చేసిన ప్రజాద్రోహం.దేశం ఈ తప్పిదాన్ని ఎప్పటికీ మరచిపోదని ఆమె ఆగ్రహం వ్యక్తపరిచారు.

**బిల్లు వైఫల్యానికి కారణం - రాజకీయ దురుద్దేశమే** బిల్లు వైఫల్యానికి కారణం బిల్లులోని లోపాలు కాదు, ప్రతిపక్షాల రాజకీయ దురుద్దేశాలే అని సౌమ్య స్పష్టం చేశారు."సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. నిర్మాణాత్మక సూచనలు చేయాలి. కానీ ప్రతిపక్షాలు ఏకంగా బిల్లును ఓడించడమే లక్ష్యంగా వ్యవహరించారని సౌమ్య దుయ్యబట్టారు.డీలిమిటేషన్‌బి అనేది ఐదు దశాబ్దాలుగా ఆగిపోయిన అనివార్య ప్రక్రియ. జనాభా పెరిగినా ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగలేదు.ఈ అసమతుల్యతను సరిదిద్దడం ప్రభుత్వ బాధ్యత.ఏదో ఒక సాకుతో బిల్లును అడ్డుకోవాలనే కుతంత్రమే ప్రతిపక్షాలది. మహిళలకు న్యాయం చేయాలన్న లక్ష్యం వారిలో లేదని పార్లమెంటు సాక్షిగా ప్రజలంతా చూశారు.ప్రతిపక్షాలు ఇప్పుడు అడుగుతున్నాయి.కేవలం ఉన్న సీట్లలోనే 33% రిజర్వేషన్లు ఇస్తే, సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉన్న ఎందరో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది. దీనివల్ల దేశంలో రాజకీయ అస్థిరత, అశాంతి ఏర్పడే ప్రమాదం ఉందని ప్రకటనలో పేర్కొన్నారు.

**పరిష్కారం ఒక్కటే...**"సిట్టింగ్ సభ్యులకు ఇబ్బంది లేకుండా సీట్ల సంఖ్యను పెంచుతూనే మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం."అంటే మహిళా రిజర్వేషన్ డీలిమిటేషన్ -- రెండూ కలిపి చేయాలి. ఇదే ఈ రెండు బిల్లులను లింక్ చేయడం వెనుక ఉన్న అసలైన ఉద్దేశం.ఆదర్శాలు మాట్లాడటానికి బాగుంటాయి. కానీ క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించే ప్రభుత్వ దూరదృష్టిని ప్రతిపక్షాలు కావాలనే విస్మరించాయి.

## శ్రీసిటీలో శ్రీవాణి ఉగాది పురస్కారాల వేడుక

**- పలువురి ప్రముఖులకు పురస్కారాల ప్రదానం**






**తిరుపతి :ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు ఉగాదిని పురస్కరించుకుని యేటా శ్రీసిటీలో నిర్వహించే ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలకు చెందిన నలుగురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందచేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా ప్రముఖ పద్య నాటక కళాకారులు డాక్టర్ మీగడ రామలింగస్వామి గారు, హరికథా భాగవతార్ డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి గారు, ఆధ్యాత్మికవేత్త కందాడై సెల్వన్ గారు, జానపద కవి గాయకులు పోల్లూరు జగన్నాథం గారు పురస్కారాలను అందుకున్నారు. విశాఖపట్నంకు చెందిన కళారత్న డా. మీగడ రామలింగ స్వామి 47 ఏళ్లుగా తెలుగు పద్యనాటక రంగంలో కవి, నటుడు, దర్శకుడు, గాయకుడు, రచయితగా విశిష్ట సేవలు అందించారు. గుంటూరు వాసి, తిరుపతి ఎస్వీ సంగీత కళాశాల మాజీ ప్రధానాచార్యులు ముప్పవరపు సింహాచల శాస్త్రి హరికథలో నాలుగు దశాబ్దాల అనుభవం, రామాయణం మరియు కర్ణాటక సంగీతంలో ప్రావీణ్యులు. ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు, మంగళంపాడుకు చెందిన కందాడై సెల్వన్ 36 సంవత్సరాల ఉపాధ్యాయ సేవ అనంతరం దివ్యప్రబంధాన్ని తెలుగులోకి అనువదిస్తూ గ్రామీణ ప్రజలకు శ్లోకాలు, స్తోత్రాలు బోధిస్తున్నారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం నివాసి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రజాకవి, గాయకుడు అయిన పోల్లూరు జగన్నాథం జానపద గాయకులుగా సుపరిచితులు. ఏఐఆర్, ఈటీవీ మాధ్యమాల్లోను తన కార్యక్రమాలు ప్రసారమై గుర్తింపు పొందారు.పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సన్నారెడ్డి, ప్రముఖులను సత్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా ఎదుగుతున్న శ్రీసిటీ, మంచి నివాసయోగ్య ప్రాంతంగా రూపుదిద్దుకునే క్రమంలో కళలను ప్రోత్సహిస్తూ శ్రీవాణి ఆధ్యాత్మిక సాహిత్య వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ప్రతినెలా నిర్వహించే శ్రీవాణి కార్యక్రమాల్లో శ్రీసిటీ పరిధిలోని ఉద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కోరారు.పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధితో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తూ శ్రీవాణి వేదిక ద్వారా ఆధ్యాత్మిక సాహిత్య కార్యక్రమాలను చేపట్టడం పట్ల శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని అభినందించారు. శ్రీసిటీలో పచ్చదనం, సమగ్ర ప్రణాళికతో కూడిన అభివృద్ధిని ప్రశంసించారు. తమ ప్రతిభను గుర్తించి ఉగాది పురస్కారాలకు ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబీకులు, పరిసర గ్రామాలతో పాటు సూళూరుపేట, శ్రీహరికోట, చెన్నై నుంచి పలువురు సాహిత్య ప్రియులు పాల్గొన్నారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ ప్రయోక్తగా వ్యవహరించారు.

## కౌన్ బనేగా ఛాంపియన్"లో విజేతగా నిలిచిన విద్యార్థిని నరసమ్మకు సన్మానం



**గూడూరు :ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** "కౌన్ బనేగా ఛాంపియన్" కార్యక్రమంలో విజేతగా నిలిచిన శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల విద్యార్థిని నరసమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు పాఠశాల కమిటీ కార్యదర్శి డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఆమెకు బహుమతి అందజేశారు.ఈ పోటీలో మొత్తం 2500 మంది విద్యార్థులు పాల్గొనగా, దశలవారీగా నిర్వహించిన ఫైనల్స్‌లో 25 మంది ఎంపికయ్యారు. అందులో నరసమ్మ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ విద్యార్థినిని అభినందిస్తూ, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్య ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, విద్యార్థులు లక్ష్యసాధనలో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయులు, అలాగే విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.